సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 27 డిసెంబర్ 2023 : పేజీలు 13

## శ్రేష్ఠ భక్త కనకదాస జీవితం అందరికీ ఆదర్శనీయం : మంత్రి పెద్దిరెడ్డి



వివరాలు 5లో

## అభివృద్ధి పనుల్లో జాప్యం చేయరాదు

- జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు



వివరాలు 2లో

## తంబళ్లపల్లె టిడిపి టికెట్ జి.శంకర్ యాదవ్ కేనా?

- నియోజకవర్గంలోకి అడపాదడపా ఇంచార్జ్ పర్యటన

-అయోమయంలో టిడిపి నాయకులు

- గ్రూపుల వారీగా కార్యక్రమాలు

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలో మంగళవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో మండల తెదేపా కన్వీనర్ పాలగిరి సిద్ధ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శంకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని రానున్న ఎన్నికల్లో తెదేపా, జనసేన పార్టీల కూటమి అభ్యర్థిని గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. గత తెదేపా ప్రభుత్వం మంజురు చేసిన పనులను ప్రస్తుతం ప్రభుత్వం మంజురు చేసిందని చెప్పుకోవడం సరికాదన్నారు. గత ప్రభుత్వం నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధి చెందలేదన్నారు. తంబళ్లపల్లె అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చినన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రంలో కక్ష రాజకీయాలు అధికం



మిగతా 2లో



## అంబరాన్నంటిన ఆడుదాం ఆంధ్ర సంబరాలు

-పండుగ వాతావరణంలో అట్టహాసంగా ఆడుదాం ఆంధ్ర క్రీడలు

-జిల్లా వ్యాప్తంగా 1.50 లక్షల మంది ఆడుదాం ఆంధ్రలో రిజిస్ట్రేషన్

-కలెక్టర్ గిరీష పి.ఎస్

-ఆసక్తి కలిగిన యువత ఉత్సాహంగా పాల్గొనాలి

- ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో క్రీడలను ఒక భాగంగా అలవర్చుకొని ఆరోగ్యవంతులుగా జీవించాలని సదాశయంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డిలు అన్నారు. మంగళవారం ఉదయం పండుగ వాతావరణంలో, అట్టహాసంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మైదానంలోని క్రీడాకారుల హర్షాతిరేఖలు మిన్నంటాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వాలీబాల్ జాతీయ క్రీడాకారిణి మరియు అన్నమయ్య జిల్లా బ్రాండ్ అంబాసిడర్ వసుమతి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత ముఖ్య అతిథులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మిగతా 2లో

## గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుకు చేరుకున్న గురుకుల పాఠశాల విద్యార్థిని



వివరాలు 5లో



వివరాలు 6లో

## టిడిపితోనే సంక్షేమ పాలన

## మానవాళి కోసమే గాయత్రి మహా యజ్ఞం



వివరాలు 7లో



## రైతు కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి

### -కాంగ్రెస్ ఇంచార్జ్ వేలూరు శ్రీనివాసరెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందుల నియోజకవర్గం లోని రైతు కూలీలను ఆదుకోవాలని పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఆయన లింగాల మండల వ్యాప్తంగా పర్యటించి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వనం బావి వద్ద ఉన్న కాశీనాయన దేవాలయంలో కాశినాయనకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫరీద్ ను పరామర్శించారు. ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురైన ఫరీద్ ఆయన పరామర్శించి ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం మండలంలోని రైతులను రైతు కూలీలను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసే కార్యక్రమాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబకపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం



**చక్రాయపేట మేజర్ న్యూస్:** చక్రాయపేట మండలంశ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో మంగళవారం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పెండ్లిమర్రి మండలం గొందిపల్లి వాస్తవ్యులు కీ.శే.మాచవరం రామచెన్నారెడ్డి ధర్మపత్ని కీ.శే. రామ సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు రామాంజనేయ రెడ్డి, కోడలు రాజేశ్వరమ్మ 1,00,116 రూపాయలు విరాళం అందజేశారులి వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం



**కాశీ నాయన, మేజర్ న్యూస్:** కాశి నాయన మండలం నరసాపురం గ్రామంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన “ఆడుదాం ఆంధ్ర” కార్యక్రమంలో భాగంగా ఈరోజు కాశీనాయనా మండలం నరసాపురం గ్రామసచివాలయ పరిధి లో కబడ్డీ ఆటను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాశీనాయన మండలం కన్వీనర్ గుండం. హనుమంతు రెడ్డి వీరు క్రీడాకారులతో మాట్లాడుతూ ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకొని తమ యొక్క ప్రతిభను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు చూపాలని సీఎం గారికి మంచి పేరు తేవాలని చెప్పడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఖాజావలి, మిద్దెల పంచాయతీ సర్పంచ్, వైస్సార్సీపీ నాయకులు నాగారెడ్డి. రామసుబ్బారెడ్డి, కె.ల్.వెంకటేశ్వర రెడ్డి ,చిన్నవలి, పుల్లయ్య, జీ. సుబ్బారెడ్డి పి. పీరావల్లి, స్థానిక నాయకులు కార్యకర్తలు మరియు మండల, సచివాలయం సిబ్బంది పాల్గొనీ విజయవంతం చేశారు.

## పోటీలను ప్రారంభించిన చైర్మన్

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన ఆడదాం ఆంధ్ర పోటీలను మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణము నందు మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, నిడకలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న పని ఒత్తిడి నుండి కూడా దూరం చేస్తుంది అన్నారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన కోరారు. మున్సిపల్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ క్రికెట్ కోకో వాలీబాల్ కబడ్డీ బ్యాట్మెంటన్ వంటి ఆటలు ఆడటం వల్ల సామాజిక సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక గొప్ప వరమన్నారు. వీటి వల్ల సంతోషకరమైన మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో సహాయపడుతుందన్నారు. క్రీడల నిర్వహణ కొరకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



వ్యాయామ ఉపాధ్యాయులు నాగా ర్జున, రాజేశ్వరి, మాధవిలత మున్సిపల్ మేనేజర్ పుల్లయ్య, అర్వో గంగిరెడ్డి,దాశరధి, వినోద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం చేయరాదు :కలెక్టర్

**- పనుల్లో నాణ్యత ప్రమాణాలు, త్వరితగతిన పూర్తి చేయాండి**

**- జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ లతో కలిసి వేంపల్లె అభివృద్ధి పనులు పరిశీలన**

**వేంపల్లె మేజర్ న్యూస్:** అభివృద్ధి పనులకు సంబంధించి ఎలాంటి జాప్యం చేయరాదని వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. మంగళవారం గండిక్షేత్రం ఆలయ పనులు, ఇడుపులపాయలోని వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు, ట్రిపుల్ ఐటీ కంప్యూటర్ లాబ్స్, వేంపల్లెలోని డిగ్రీ కళాశాల, ఉర్దూ జూనియర్ కళాశాల, రోడ్లు విస్తరణ పనులు, అండర్ డ్రైనేజీ, నాలుగు రోడ్ల కూడలి, రోడ్డు భవనాల కొత్త భవనం, రైతు బజార్ పనులను కలెక్టర్ తో పాటు, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. స్థానిక జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు లతో కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే నెల ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా వీటి ప్రారంభోత్సవాలు ఉండేలా చొరవ చూపాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సూచించారు. పనుల్లో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీఓ వెంకటేషు, తహసీల్దార్ ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, రోడ్డు భవనాలశాఖ ఇఇ సిద్దారెడ్డి, డీఇ చంద్రశేఖర్ రెడ్డి, ఏఈ రమణ, ఏపిఈడబ్ల్యూఐడిసి డీఈ సుబ్రమణ్య కుమార్, విద్యుత్ డీఇఇ శ్రీకాంత్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఇఇ వెంకటేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె టిడిపి టికెట్ జి.శంకర్ యాదవ్ కేనా?

**(మొదటి పేజీ తరువాయి)**అయ్యాయన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని, త్వరలో జరిగే ఎన్నికల్లో తెదేపా గెలుపుకు కార్యకర్తలు పట్టుకోమ్మల్లా పనిచేయాలని సూచించారు. బూత్ లెవల్ నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. వైకాపా నాయకులు తెదేపా నాయకులను టార్గెట్ చేసి కేసులు నమోదు చేయడం సరికాదన్నారు.కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పర్వీన్తాజ్, నియోజకవర్గ పరిశీలకులు గురువారెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సాయినాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనాథ రెడ్డి , మండల తెదేపా కన్వీనర్లు ఆనందరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఈశ్వరప్ప, నాయకులు రమణ చెన్న క్రిష్ణ, వెంకటస్వామి, మౌలా, సుధాకర్నాయుడు, రామాంజులు, నాగమల్లప్ప, కట్టా హరి తదితరులు పాల్గొన్నారు.

**అయోమయంలో టిడిపి కార్యకర్తలు:**

తంబళ్లపల్లె నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ శంకర యాదవ్ నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న రానున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని పర్యటనలకు విచ్చేస్తున్న సందర్భంగా టిడిపి అసంతృప్తి వర్గం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ గ్రూపుల వారిగా కార్యక్రమాలు చేపడుతూ కార్యకర్తలపై దాడులు జరిగి కుటుంబాలకు బంధుమిత్రులకు దూరంగా ఉంటున్న కష్ట సమయాల్లో పలకరించని నాయకుడు మాకు అవసరమా అని కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

లోకేష్ బాబు యవగలం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి నాయకులను వైసిపి అడ్డుకునే ప్రయత్నం చేసిన తూతూ మంత్రంగా శంకర యాదవ్ పర్యటించి వచ్చి వెళ్లారని, కనీసం జర్నలిస్టుపై దాడి చేసిన స్పందించకపోవడం హస్యాస్పదమని, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పై అంగళ్లు వద్ద జరిగిన దాడులలో ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు కేసులు బనాయించిన, జైలుకు వెళ్లిన వారి కుటుంబాలకు గాని పలకరించిన దాఖలాలు లేవని చర్చించుకుంటున్నారు. పార్టీ అధినేత మా నాయకులు చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకులను తీసుకొచ్చి నియోజకవర్గంలో సేవలు అందించడానికి ఉన్న నాయకుడిని ఎంచుకొని టికెట్ కేటాయిస్తే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి బాటలో నడుస్తుందని అసమ్మతి వర్గం నాయకులు చర్చించుకుంటున్నారు.

## అంబరాన్నంటిన ఆడుదాం ఆంధ్ర సంబరాలు

**(మొదటి పేజీ తరువాయి)**క్రీడా జ్యోతిని వెలించారు. గాలిలోకి బెలూన్లను వదిలారు. శాంతికి చిహ్నంగా కపోతాలను ఎగురవేశారు. అనంతరం పాల్గొన్న క్రీడాకారులుచే ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాలావరకు చదువుకునేటప్పుడు మాత్రమే క్రీడలలో పాల్గొని ఆ తర్వాత వాటిని మరిచిపోతాం. నేడు అలా కాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై దృష్టి ఉంచి శారీరిక ధారుఢ్యం మెరుగుపరుచుకోవాలని ఆడదాం ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మన రాష్ట్రంలో చాలావరకు ప్రతిభ కలిగిన వారు ఉన్నారు. వారందరినీ వెలుగులోకి తేవాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంత అవసరం. ఎక్కడో చిన్న చిన్న గ్రామాల నుంచి పెద్ద పెద్ద క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారు. దేశంలో జరిగే ఐపీఎల్ లో పాల్గొనేవారు సగం మంది క్రీడాకారులు, లేదా వారి తల్లిదండ్రులు హోటల్లో పని చేయడం, ఆటో డ్రైవర్లు మెకానిక్ లు రైతులు ఉన్నారు. ఐపీఎల్ నిర్వహణ ద్వారా వారందరి ప్రతిభ బయటకు వస్తోంది. అదేవిధంగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ లలో కూడా రాష్ట్రంలో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ప్రధాన ఉద్దేశం. మీరందరూ ఇందులో భాగస్వాములు కావాలి క్రీడా స్ఫూర్తిని విరజిమ్మాలి. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నేటి నుండి ఫిబ్రవరి 10 వరకు జరుగుతుంది. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న అతి పెద్ద మొట్టమొదటి స్పోర్ట్స్ టోర్నమెంట్ ఆడుదాం ఆంధ్ర అని అన్నారు .క్రీడలలో ప్రతిభ ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 1.50 లక్షల మంది ఆడుదాం ఆంధ్ర లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. క్రీడా స్ఫూర్తితో జిల్లాకు ఎక్కువగా పథకాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తెచ్చేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. ఆడుదాం ఆంధ్ర లో రాయచోటి యువత సత్తా చాటాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన సీఎం జగన్ క్రీడలలో కూడా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలపాలన్న మహోన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం సీఎం జగన్ అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. పేదలకు సొంత బిడ్డలా ఉన్నారన్నారు. యువత కోసం ఏకకాలంలో 1.30 లక్షల సచివాయాలలో శాశ్వత ఉద్యోగాలను కల్పించారన్నారు. సుమారు 60 వేలకు పైగా వైద్య ఆరోగ్య రంగంలో ఉద్యోగాలను భర్తీ చేసి దేశం రాష్ట్రం వైపు చూసేలా సీఎం జగన్ కృషి చేశారన్నారు. పారిశ్రామిక రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ లో రాష్ట్రం నెంబర్ 1 స్థానంలో ఉందని, క్రీడల్లో కూడా రాష్ట్రం ముందంజలో ఉండాలన్నదే సీఎం జగన్ ధ్యేయమన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను గ్రామ,వార్డు సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఐదు దశల్లో 2.99 లక్షల మ్యాచ్‌లు, ఈవెంట్లు నిర్వహించనున్నారన్నారని తెలిపారు.

15 ఏళ్లు పైబడిన బాలబాలికలకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖోతో పాటు 3కే మారథాన్, యోగా, టెన్నికాయిట్ వంటి పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ క్రీడల్లోనూ పోటీలను పెడుతున్నారన్నారు. ఇందులో భాగంగా ఆయా సచివాలయాల పరిధిలో బాలబాలికలకు విడివిడిగా స్పోర్ట్స్ కిట్లను అందిస్తున్నారన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులని కనుగొని వారిని జాతీయ,అంతర్జాతీయ వేదికలకు పరిచయం చేయడం, క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం సీఎం జగన్ లక్ష్యమన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలకు నియోజకవర్గ స్థాయిలో తొలి స్థానంలో నిలిస్తే రూ.35 వేలు, జిల్లాస్థాయిలో ప్రైజ్ మనీ రూ.60 వేలు, రాష్ట్రస్థాయి ప్రైజహమనీ రూ.5 లక్షలుగా ఉందని, అదే రెండో ప్రైజ్ విషయానికి వస్తే నియోజకవర్గస్థాయిలో రూ.15 వేలు, జిల్లాస్థాయిలో రూ.30వేలు, రాష్ట్ర స్టాయిలో రూ.3 లక్షలుగా నిర్ణయించారని, ఇక, మూడో ప్రైజ్‌గా నియోజకవర్గ స్థాయిలో రూ.5వేలు, జిల్లాస్థాయిలో రూ.10వేలు, రాష్ట్రస్థాయిలో రూ.2 లక్షలుగా నిర్ణయించారన్నారు. బ్యాండ్మింటన్ డబుల్స్ విభాగంలో మొదటి బహుమతి ప్రైజ్ మనీ నియోజకవర్గ స్థాయిలో రూ.20వేలు, జిల్లాస్థాయిలో రూ.35 వేలు, రాష్ట్రస్థాయిలో రూ.2 లక్షలుగా నిర్ణయించారు. రెండో ప్రైజ్‌గా నియోజకవర్గస్థాయిలో రూ.10వేలు, జిల్లాస్థాయిలో రూ.20 వేలు, రాష్ట్రస్థాయిలో రూ.లక్షగా మూడో ప్రైజ్ కింద నియోజకవర్గ స్థాయిలో రూ. 5వేలు, జిల్లాస్థాయిలో రూ.10వేలు, రాష్ట్రస్థాయిలో రూ.50వేలుగా నిర్ణయించారన్నారు. నియోజకవర్గంలో 98, జిల్లాలో మొత్తంగా 500 పైబడి గ్రామ, వార్డు సచివాలయాలున్నాయన్నారు.

నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న యువత ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అలాగే రాజకీయ నాయకులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, విలేకరులతో కూడా స్పోర్ట్స్ టీం ఏర్పాటు చేసి ఆడదాం ఆంధ్ర కార్యక్రమాలలో భాగస్వాములు చేయాలని స్పోర్ట్స్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వని తరుణంలో జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ క్రీడలకు సంబంధించి కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర క్రీడలను నిర్వహించబడునని తెలిపారు. క్రీడలు ఆడడం వలన మనిషి శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉండి ఉల్లాసంగా ఉండేందుకు దోహద పడతాయన్నారు. ఈ క్రీడలలో పాల్గొనుటకు మండలం మొత్తంగా దాదాపు 6500 మంది ఆడుటకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం చాలా సంతోషకరమన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి క్రికెట్ ఆడి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ అండ్ ఆర్ డి సలహాదారులు నాగార్జున్ రెడ్డి, ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు చిన్న రాజశేఖర్ మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో వరప్రసాదరావు తహసిల్దార్ గంగయ్య ఆర్డబ్ల్యూఎస్ సుబ్రహ్మణ్యం విద్యుత్ శాఖ మహేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 35 ఎర్రచందనం దుంగలు పట్టివేత

**-తమిళ కూలి అరెస్ట్: మరో 7గురు పరారీ.**

**-సిద్దవటం రేంజర్ కళావతి**



**సిద్దవటం మేజర్ న్యూస్:**సిద్దవటం రేంజ్ లోని సిద్దవటం టౌన్ బీటు ఎద్దుల కొండాలు ప్రదేశంలో 35 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రేంజర్ మాట్లాడుతూ లంకమల అభయారణ్యంలోని సిద్దవటం టౌన్ బీటులో సోమవారం అటవీశాఖ సిబ్బందితో కలిసి కూబింగ్ నిర్వహించామన్నారు. కూంబింగ్ లో భాగంగా అలికిడి అవుతుండడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామని దాడుల్లో 35 ఎర్రచందనం దుంగలు పట్టుకున్నామన్నారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగల విలువ రూ.2లక్షల 35 వేలు ఉంటుందన్నారు. అలాగే ఈ దాడుల్లో తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లాకు చెందిన పెరుమాల్ సుబ్రమణి ని అదుపులోకి తీసుకున్నామని మరో 7 గురు కూలీలు పరారయ్యారన్నారు. పరారైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నామని పట్టుబడిన నిందితుడిని తిరుపతి కోర్టుకు తరలించామన్నామన్నారు. ఎర్రచందనం అక్రమాలకు పాల్పడినా, సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు చెపడుతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీటు అధికారి పెంచల్ రెడ్డి, అసిస్టెంట్ బీటు అధికారులు హైమావతి, నారాయణ రెడ్డి, బేస్ క్యాంపు, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలు

**సిద్దవటం మేజర్ న్యూస్:**ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తుందని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి, మండల కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ నూర్ తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం సచివాలయ పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో భాగంగా వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, దేహధారుడ్యాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. అంతేగాక క్రీడా కారులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలను కల్పించి ప్రోత్సహస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ పులిరామ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, జంగాలపల్లి పంచాయతీ కార్యదర్శి జానకి, వెల్ఫేర్ అసిస్టెంట్ డేవిడ్, పీడీ రెడ్డమ్మ, వాలంటీర్లు పాల్గొన్నారు.



## క్రీడా పోటీలను ప్రారంభించిన కడప ఆర్డీవో మధుసూదన్



**సిద్దవటం మేజర్ న్యూస్:**యువత క్రీడా స్ఫూర్తిని చాటాలని కడప ఆర్డీఓ మధుసూదన్ తెలిపారు. మండలంలోని మాధవరం-1 గ్రామపంచాయతీలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను కడప ఆర్డీవో మధుసూదన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను నిర్వహించి క్రీడా కారులను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీదేవి, మాధవరం-1 సర్పంచ్ అవ్వారు జానకిరామయ్య, సచివాలయ కార్యదర్శులు సి లక్ష్మి నరసయ్య, ఎం సుజాత, సచివాలయం కన్వీనర్లు వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, వెంకట్, ఉప సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ దేరంగుల శివయ్య, గ్రామ వాలంటీర్లు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జరిగిన వాలీబాల్ పోటీలలో ఎస్. కే. ఆర్ నగర్ కు చెందిన భవాని టీం విద్యార్థులు గెలుపొందారు.

## నలపరెడ్డి పల్లె గ్రామంలో మహిళ ఆత్మహత్య



**పులివెందుల క్రైమ్ మేజర్ న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని నల్లపరెడ్డి పల్లె గ్రామం లో నివాసముంటున్న మేకల జ్యోతి( 27)అనే మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకోవడం జరిగింది.వివరాలలోకి వెళితే కొండాపురం మండలం రైల్వే కొండాపురం బుక్కపట్నం నుంచి బతుకుదెరువుకై మేకల ఆనంద్ బాబు తన భార్య పిల్లలు తో కలిసి నల్లపురెడ్డి పల్లె గ్రామముకు వచ్చి అక్కడ ఒక హాస్టల్ లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తుండే వారు వీరికి ముగ్గురు పిల్లలు మంగళవారం మధ్యాహ్నం ఆనంద్ బాబు క్యారియర్ కోసం ఒక అతన్ని ఇంటికి పంపించానని అతని ఇంటి దగ్గరికి వెళ్లి గా అతని భార్య ఉరివేసుకొని ఉండటంతో వెంటనే అక్కడి నుంచి వెళ్లి ఆనంద్ బాబు కు తెలియజేయడంతో వెంటనే చేరుకున్నానని అతను తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై అరుణ్ రెడ్డి తన సిబ్బందితో వెంటనే ఆ గ్రామానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు అనంతరం మృతి దేహాన్ని ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం తరలించారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం



**మైదుకూరు మేజర్ న్యూస్:**ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రికెట్ కిట్లను అందించిన మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మైదుకూరులోని ఆర్ఎస్ గ్రౌండ్లో రాష్ట్ర ప్రభుత్వం సీఎం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రికెట్ కిట్లను అందజేసినమున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర పిల్లలతో పాటు ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో ఆహ్లాదంగా క్రికెట్ లో పాల్గొని మున్సిపల్ చైర్మన్ బౌలింగ్ మరియు బ్యాటింగ్ ఆడటం జరిగింది. తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఆటలు ఆడటం పిల్లలతో ఈ విధంగా సరదాగా ఉందని తెలపడం జరిగింది.

## 15 వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరసన

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**అంగన్వాడీల న్యాయమైన కోర్కెల సాధనకు చేపట్టిన సమ్మె కార్యక్రమం 15వ రోజుకు చేరింది. లక్కిరెడ్డిపల్లి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఖాళీ కంచాలు మోత మోగించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన కోరికలు తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందని పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి అక్కచెల్లెమ్మలకి తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామనీ మాట తప్పారని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఐదు లక్షల రూపాయలు కనీస వేతనాలు 26,000 వేతనంలో సగం పెన్షన్ ఇచ్చేదాకా పోరాటం కొనసాగిస్తామని ఎన్ని అడ్డంకులైన సమ్మె విరమించే ప్రసక్తి లేదని సమ్మె మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె కార్యక్రమానికి కెవిపిఎస్ నాయకులు వెంకటయ్య జిల్లా రైతు సంఘం నాయకులు రామచంద్ర పాల్గొని మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి కార్యదర్శి ఓబులమ్మ, సెక్టార్ లీడర్లు అరుణ, సునీత, లక్ష్మీదేవి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైభవంగా క్రిస్మస్ వేడుకలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దొంతి వీధి నందు నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ అధ్యక్షతన సోమవారం రాత్రి క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి హాజరైన ఫాస్టర్ రమేష్ బాబు క్రీస్తు సందేశాన్ని,శాంతి సందేశాన్ని వినిపించడం జరిగింది.అలాగే క్రిస్మస్ ప్రార్థన లు చేశారు.అనంతరం రెడ్డి సాహెబ్ పార్టీ శ్రేణులతో కలసి క్రిస్మస్ కేకు కట్ చేశారు.అ అనంతరం అయన మాట్లాడుతూ నియోజకవర్గం లో క్రైస్తవ సోదరులు,వారి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా, ఈశ్వరమ్మ,చల్లా నాని,మహమ్మద్ రఫీ,మహమ్మద్ అలీ,సయ్యద్,సురేంద్ర రెడ్డి, మహబూబ్ పీర్,బక్షు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఎర్రబల్లి రవీంద్ర

మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం డిసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకష్ సమక్షంలో అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బరుగు మంజునాథ ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గానికి చెందిన ఎర్రబల్లి రవీంద్రను జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియామక పత్రాన్ని రవీంద్రకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చినందుకు శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.నాకు ఈ పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రాజుకి,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సాకే శంకర్,డిసిసి అధ్యక్షులు అల్లా బకాష్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బరుగు మంజునాథ్,మదనపల్లి నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ తదితరులకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.



## కోడిగుడ్లపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం

**కాశి నాయన,మేజర్ న్యూస్:** అవధూత కాశినాయన మండలము, కోడిగుడ్లపాడు గ్రామం లో బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకుడు నల్లేరు విశ్వనాథ రెడ్డి కోడిగుడ్లపాడు హైస్కూల్ నందు మన ముఖ్యమంత్రి అయినటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమనీ స్కూల్లో ఉన్నటువంటి ప్రత్యేక విద్యార్థి మరియు విద్యార్థిని అందరూ కూడా సంపూర్ణంగా వినియోగించుకొని జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలలో పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ప్రస్తుత రాబోయే కాలంలో దేశ భవిష్యత్తుకు క్రీడారంగం ప్రధాన ఉపయోగపడుతుందని విద్యార్థులకు విద్యార్థినిలకు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి తెలియజేశారు కార్యక్రమములో కోడిగుడ్లపాడు సచివాలయం కన్వీనర్ గురు ప్రభాకర్ రెడ్డిహైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గురుబ్రహ్మం, పంచాయతీ ముఖ్య నాయకులు,మండల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## గుడికి విరాళం ఇచ్చిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తన పూర్వీకుల గ్రామమైన జిల్లాలోని బి.మఠం మండలం, రేకలకుంట గ్రామంలో వెలసిన "రాణిబావి గంగమ్మ తల్లి దేవస్థానం" ఆలయ పునర్నిర్మాణం కొరకు మంగళవారం ఎంపీ అవినాష్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి సహకారంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన ఒక కోటి రూపాయలకు గాను 25 లక్షల రూపాయల చెక్కును మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ కింద ఎంపీ, ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా వైయస్సార్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీకి ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ గుడికి విరాళంగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పల శివ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, రేకలకుంట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతర వేలం పాట రూ.21,34,000 లక్షలు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** మార్చి 12,13,14 తేదీలలో జరగబోవు గంగమ్మ జాతర వేలంపాటలో ఈ ఏడాదికి 21,34,000, లక్షల రూపాయలు వేలంపాట జరిగింది. ఈ వేలంపాటలో తలనీలాలు,టోల్గేట్, కొబ్బరికాయలు, విడుదల కొబ్బరికాయలు, విడుదల లో పూలదండలు సంబంధించి వేలంపాట నిర్వహించారు. గత ఏడాది కంటే కంటే ఈ ఏడాది 3.9 లక్షల రూపాయలు పెరిగిందని ఆలయ కార్య నిర్వహణ కార్యదర్శి రవీంద్ర రాజు తెలిపారు. ఈ వేలంపాట దేవాలయ ధర్మదాయ శాఖ పర్యవేక్షణ అధికారి జనార్ధన్, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి, గడ్డం ప్రభాకర్ రెడ్డి, చైర్మన్ సామాల నర్సింహారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వేలంపాట పూర్తయిన వెంటనే డిపాజిట్ చెల్లించిన వారికి తిరిగి చెల్లించరని ఆయన తెలిపారు. వేలంపాట దక్కించుకున్న వారు వెంటనే డబ్బులు చెల్లించాలని అభ్యర్థులకు తెలిపినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు సుబ్బరాయుడు, సుబ్బయ్య, గంగమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు రామచంద్ర రెడ్డి,శేఖర్ లు పాల్గొన్నారు

## దాతల సహకారంతో కళ్యాణకట్టుకు భూమి పూజ

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి జాతర ఆలయం ఆవరణంలో కళ్యాణకట్టుకు మంగళవారం భూమి పూజ చైర్మన్ సామల నర్సింహారెడ్డి,కార్యనిర్వహణ అధికారి రవీంద్ర రాజులు శాస్త్రోక్తంగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా గంగమ్మ జాతరలో కళ్యాణకట్టు లేక బహిరంగ ప్రదేశంలో వెంట్రుకలు తీయించుకుంటున్నారని, ఓ గది ఏర్పాటు చేయాలని దాతలు ముందుకు వచ్చారని దాతల సహకారంతో జాతరలోపు కళ్యాణకట్టు గది ఏర్పాటు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుబ్బరాయుడు,ఆలయ పూజారులు రామచంద్ర రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.







## క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సంపాదించాలి

### -మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని మునిసిపల్ ఇంచార్జి వై యస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ,మునిసిపల్ వైస్ చైర్మన్ యస్.హాఫీ జుల్లా, మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డితో కలిసి స్థానిక ధ్యాన్ చంద్ క్రీడా మైదానం నందు ప్రారంభించారు. క్రీడా కారులను ఆయన పరిచయం చేసుకొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు రెడ్డి మాట్లాడుతూ క్రీడా కారులు అందరూ క్రీడాస్ఫూర్తి తో అడాలి అని పులివెందుల మునిసిపాలిటీ కి చెందిన క్రీడా కారులు రాష్ట్ర స్థాయిలో ఆడేలా కష్టపడాలి అని మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ కోరారు. పులివెందుల మున్సిపాలిటీకి చెందిన జట్టు రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధిస్తే ప్రైజ్ మనీ తో పాటు ఒక లక్ష రూపాయలను పురపాలక సంఘం తరుపున బహుమతిగా అందిస్తామన్నారు. ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాధవ కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి, కౌన్సిలర్ కోడి రమణ, పార్నపల్లి కిషోర్, పురుషోత్తం డేనియల్ లక్ష్మీ భార్గవి గుల్జా బేగం, ఖాదర్ కో ఆప్షన్ చంద్రమౌళి, జె సి ఎస్ చంద్రమౌళి, వైకాపా నాయకులు మస్తాన్, రవి, శ్రీరాములు సిద్దయ్య సచివాలయం సిబ్బంది మరియు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సీకే వెంకట నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత రక్తవర్గీకరణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని విజేత కోచింగ్ సెంటర్ నందు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం 150 మంది విద్యార్థినీ,విద్యార్థులకు హెల్పింగ్ మైండ్స్ బృందం ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమం నిర్వహించి గుర్తింపు కార్డులు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా విజేత కోచింగ్ సెంటర్ శంకర్ యాదవ్ మాట్లాడుతూ చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందు ఉండాలని,మదనపల్లి పట్టణంలో హెల్పింగ్ మైండ్స్ సేవలు ఆదర్శనీయమని,సంస్థ వ్యవస్థాపకుడు తమ ట్యూషన్ పూర్వవిద్యార్థి కావడం తమకు కూడా గర్వకారణమన్నారు. అనంతరం హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తమ బ్లడ్ గ్రూప్స్ తెలుసుకోవాలని,తాను చదువుకున్న ట్యూషనులో ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమం నిర్వహించి రక్తదాన ఆవశ్యకత తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన సలార్ చిత్రంలో వెండితెరపై అఘోరా పాత్ర పోషించిన తమ సంస్థ సభ్యుడు అశోక్ ని విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు పురుషోత్తం,అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు యువత క్రీడా స్ఫూర్తిని చాటాలి

**కలసపాడు మేజర్ న్యూస్ :** ఆడదాం ఆంధ్ర కార్యక్రమం లో కలసపాడులో లిట్ క్యాప్ డైరెక్టర్ సగిలి సుదర్శనం రాజుపాలెం సర్పంచ్ రామకృష్ణారెడ్డి మండల జెఎస్సి కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఏ రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించని విధంగా క్రీడలను ప్రోత్సహిస్తూ ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు ముఖ్యమైన కార్యక్రమం జగనన్న ఆరోగ్య-సురక్ష, ఆడదాం ఆంధ్ర కార్యక్రమాలను మనం ముందుకు తీసుకొచ్చారని వీటి ద్వారా గ్రామస్థాయి , మండల స్థాయి ,జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు 47 రోజులపాటు నిర్వహించే ఈ క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి మంచి బహుమతులు ఉంటాయని తెలియజేశారు క్రీడలతో అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సూచించారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మురలీధర్ రెడ్డి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ ఏవో వరదరాజు మండల అధికారులు మండల ఉపాధ్యక్షులు అన్న రెడ్డి విజయభాస్కర్ రెడ్డి కొత్తకోట సహకార సంఘ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి మండల వైసీపీ నాయకులు అంకన్న గారి గురువు రెడ్డి నారాయణ పులి వీరారెడ్డి గురయ్యా రాంబాబు షరీఫ్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ రైల్వే గేటు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు క్రింద పడి మృతి చెందాడు. కదిరి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రైల్వే గేట్ సమీపంలోని రైలు పట్టాలపై మృతదేహం పడి ఉన్నట్లుగా స్థానికులు నుంచి మంగళవారం సమాచారం అందటంతో ఘటనాస్థలికి చేరుకున్న రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడి వివరాలు ఆరా తీసేందుకు ప్రయత్నించగా ఎటు వంటి ఆధారాలు లభించలేదు. మృతుడు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉంటాడని, తెలుపు రంగు గిర్రల షర్ట్, నల్ల రంగు ఫ్యాంటు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. కదిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ శివరెడ్డి, సి అర్ పి హెడ్ కానిస్టేబుల్ మహబూబ్బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా - విద్యార్థికి కాలు కట్ అయింది

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో వనం బావి వద్ద శ్రీ కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవం జరుగుతున్న నేపథ్యంలో బీసీ హాస్టల్ విద్యార్థులకు ప్రమాదం చోటుచేసుకుంది. వనం బావి వద్ద విద్యార్థులు భోజనాలు చేసి తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి 20 మందికి పైగా గాయాలు అందులో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. దాదాపు ట్రాక్టర్ లో 50 మందికి పైగా ఉన్నట్లు సమాచారంలింగాల గ్రామంలోని అరుణ్ కుమార్ పదవ తరగతి విద్యార్థికి ఎడమ కాలు పూర్తిగా కట్ అయినట్టు తెలిపారు హటావోటెన 108 వాహనంలో విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం పర్యవేక్షణ లోపంతోనే ప్రమాదంజరిగినట్టు సమాచారం.



## గంగనపల్లి నుండి వరికుంట్ల చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం



**కాశినాయన, మేజర్ న్యూస్:** కాశీనాయన మండలం గంగనపల్లి గ్రామం నందు గంగనపల్లి నుండి వరికుంట్ల చెరువు కు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించి రైతులతో మాట్లాడుతున వైస్సార్సీపీ నాయకులు కాశినాయన మండలం కన్వీనర్ గుండం. హనుమంతు రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు నాగారెడ్డి. రామసుబ్బారెడ్డి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల గంగనపల్లి నుండి మొదలుకొని వరుకుంట్ల వరకు ఉన్నటువంటి వందల ఎకరాలకు నీటి సదుపాయం కల్పించడం చాలా సంతోషకరం అంతే కాకుండా ఈ చుట్టుపక్కల గ్రామాల్లో నీరు నిలవ లేకపోవడం వల్ల ఎండాకాలం వస్తే కనీసం తాగటానికి నీరు లేక ప్రజలు అలమటించిపోయారు ప్రతి సంవత్సరం కూడా గ్రామాల్లో త్రాగునీరు లేక ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజలకు తాత్కాలిక ఉపశమనం లభించే ఇలాంటి ఇబ్బందులు ఎన్నో పడి పంటలు పండించుకోవడానికి సరిపడ నీరు లేకా ఎన్నో ఎకరాల భూమి నిరుపయోగంగా పడి ఉంది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు ఈ సమస్యలను గ్రహించినటువంటి ప్రభుత్వము గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేరుస్తుందని పనులు ప్రారంభించడంతో చుట్టుపక్కల గ్రామాలప్రజలు ఆనందోత్సాహంతో సంతోషంతో ప్రభుత్వానికి, ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు మండల వైయస్సార్ పార్టీ రాజకీయ నాయకులులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని తెలియజేశారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుకు చేరుకున్న గురుకుల పాఠశాల విద్యార్థిని



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**మండల కేంద్రంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ఉమా దుర్గావతి విద్యార్థిని ఈనెల 25 తేదీన హైదరాబాదు గచ్చిబౌలిలో జరిగిన జాతీయ నృత్య ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ ద రికార్డు సాధించింది. ఉమా దుర్గావతి లక్కిరెడ్డిపల్లిలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతూ చిన్నప్పటినుంచి డాన్స్ ప్రాణంగా భావించి తన తల్లి ప్రోత్సాహంతో తిరుపతి కాళహస్తి ప్రాంతాలలో రాష్ట్రస్థాయిలో నంది అవార్డు తో సహా ఎన్నో విజయాలు సాధించింది. ఈమధ్య హైదరాబాదు గచ్చిబౌలిలో జరిగిన జాతీయ నృత్య ప్రదర్శనలో పాల్గొని రికార్డు సాధించింది. ఈమె ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ విజయ ఉపాధ్యాయులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి ముఖ్య నాయకులను కలిసిన జయచంద్ర రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:**తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో మంగళవారం టిడిపి యువ నాయకుడు పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి పెద్దమండ్యం మండలంలోని మందలవారిపల్లికి చెందిన సి వేణుగోపాల్ రెడ్డి, మరియు తంబళ్లపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉత్తం రెడ్డి, దాదంవారిపల్లికి చెందిన నాయకులను పలకరించి నియోజవర్గంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మంత్రి గిరిధర్ రెడ్డి, మార్కేరి ఆంజనేయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో తమ గుర్తింపు చాటుకోవాలి

**- పులివెందుల మార్కెట్ యార్డు డైరెక్టర్ వి. రామకృష్ణారెడ్డి**

**వేంపల్లె మేజర్ న్యూస్:**క్రీడలతో తమ గుర్తింపు చాటుకోవాలని పులివెందుల మార్కెట్ యార్డు డైరెక్టర్ వి.రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని అలిరెడ్డిపల్లి గ్రామంలో ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం వివిధ క్రీడాలతో క్రీడాకారులు తమ ప్రతిభను చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రీడా స్ఫూర్తిని పెంపోదించేందుకు ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడా పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నేత చంద్ర శేఖర్ రెడ్డి, ఎంపిటిసి వి.ప్రదీప్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గంగయ్య, ఉప సర్పంచ్ పసుపులేటి శివశంకర్, సచివాలయ సెక్రటరీ లక్ష్మణరావు, విఆర్ఓ శివశంకర్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# శ్రేష్ఠ భక్త కనకదాస జీవితం అందరికీ ఆదర్శనీయం

**- కురుబల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక చొరవ**

**- కురబ జాతి అభివృద్ధి కోసం జబ్బల శ్రీనివాసులు సేవలు ప్రశంసనీయం**

**- రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కురుబల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ శ్రేష్ఠ భక్త కనకదాస జీవితం అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,బైపాస్ రోడ్డు,సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న రామతులసమ్మ కన్వెన్షన్ సెంటర్ నందు కురుబ/కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,షెపర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్ ఏపీ అధ్యక్షులు,బీసీ సంక్షేమ సంఘం దక్షిణ భారతదేశ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు 536వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య,షెపర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షులు, కర్ణాటక మాజీ మంత్రి విశ్వనాథన్,జాతీయ ఉపాధ్యక్షులు,కర్ణాటక మాజీ మంత్రి రేవన్న తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కురుబ కులం ఎంతో చారిత్రాత్మమైందని,శ్రీశ్రీశ్రీ భక్త కనకదాస కురబ కులంలో పుట్టిన ఆణిముత్యం అని కొనియాడారు.కురుబల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకచొరవ చూపుతున్నాం న్నారు. 2019 ఎన్నికల్లో వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కుప్పంలో చాలా పెద్దఎత్తున కనకదాసు విగ్రహ ఆవిష్కరణ చేశామన్నారు.భక్త కనకదాస అంటే తెలియని వారు ఉండరని,కర్ణాటక రాష్ట్రం తరహాలో ఇక్కడ కూడా ఆయన జయంతి వేడుకలను జరుపుకొందామని అందుకు కుప్పంలో శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.మదనపల్లిలో భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటు చేస్తామని స్థలం,సహకారం కూడా అందిస్తామన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బిసి,ఎస్సి,ఎస్టి మైనార్టీల సంక్షేమం అభివృద్ధి కోసం పోరాడుతున్నారని గుర్తు చేశారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ప్రతిపక్ష నేత 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు కురుబల సంక్షేమానికి ఏమి చేశారని ప్రశ్నించారు.తన 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ పేదల అభ్యున్నతి కోసం పరితపించే జగన్మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదని కితాబునిచ్చారు.అదేవిధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కురబ జాతి అభివృద్ధికి జబ్బల శ్రీనివాసులు చేస్తున్న ప్రశంసనీయమని,సొంత నిధులతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపికి ప్రజల మద్దతు, అండదండలు, ఆదరాభిమానాలు అందించాలని కోరారు.గత నాలుగున్నర ఏళ్ల కాలంలో రెండు సంవత్సరాలు కరోనాతో ఇబ్బంది పడ్డామని,కేవలం మిగిలిన రెండున్నర ఏళ్ల కాలంలోనే సంక్షేమం అభివృద్ధి ఇంత జరిగిందంటే మరోసారి అవకాశం ఇస్తే పెద్దఎత్తున మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని చెప్పారు.తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో కురుబలకు మొలకలచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఇవ్వడంతో పాటు ఏడు మందికి సర్పంచులు,ఇరువురికి ఎంపిటిసిలు,మరొకరికి వైస్ ఎంపిపితో సముచిత స్థానం కల్పించమన్నారు.రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కురబల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల అండదండలు ఎనలేని వని కొనియాడారు.అనంతరం జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కురబ కులానికి చేసిందేమీ లేదన్నారు.వైయస్సార్సీపీలో ఒక ఎంపీ,ఇద్దరు ఎమ్మెల్యేలకు అవకాశం ఇవ్వడమే కాకుండా మంత్రివర్గంలో మూడు సంవత్సరాలు పాటు అవకాశమిచ్చి,ప్రస్తుతం మరో మహిళా మంత్రికి అవకాశం ఇచ్చారని వివరించారు.మదనపల్లి పట్టణంలో కురబలు ఏర్పాటు చేసే భక్త కనకదాస విగ్రహానికి స్థలం కేటాయించాలని కోరారు.కురుబ కుల జాతి అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం మంత్రికి,అతిధులకు జ్ఞాపికలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో షెఫర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్ అధ్యక్షులు విశ్వనాథ్,మాజీ మంత్రి రేవన్న జబ్బల గాయత్రి,జబ్బల శ్రీసాయి,మంజనాథ్,కప్పల రాజన్న,శ్రీనివాసులు,గుడి రామాంజులు, కదిరి రాజ్ కుమార్ పెద్ద సంఖ్యలో కురబ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించిన నోడల్ అధికారి

**-జిల్లా కలెక్టర్ గిరీష పీఏస్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా లోని వీరబల్లి పంచాయితీలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వ కామర్స్ శాఖ అడిషనల్ సెక్రెటరీ మరియు వికసిత్ భారత్ సంకల్పయాత్ర రాష్ట్ర నోడల్ అధికారి పీయూష్ కుమార్.ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర జిల్లా ప్రభారి అధికారి శ్రీ ప్రకాష్ ఖిచ్చి, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్టీవో రామకృష్ణారెడ్డి, స్థానిక ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటిని సద్వినియోగం చేసుకోవడంపై అవగాహన కల్పించుటకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించి ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర రాష్ట్ర నోడల్ అధికారి పీయూష్ కుమార్.కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలపై విస్తృత అవగాహన కలిగించుకుని అర్హులందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వికసిత్ భారత్ సంకల్పయాత్ర రాష్ట్ర నోడల్ అధికారి పీయూష్ కుమార్ పిలుపునిచ్చారు.





# చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా

**-టీడీపీ, జనసేన సమన్వయంతో ముందుకెళ్దాం...**
**- తంబళ్లపల్లి టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్.**

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా అని తంబళ్లపల్లి టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా రంజక పరిపాలన సాగాలంటే అది టిడిపి తోనే సాధ్యమని అన్నారు. బాబు సూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని టిడిపి నాయకులను ఆదేశించారు. టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోను వివరించారు. రైతులకు ప్రతి సంవత్సరం రూ. 20వేలు ఇవ్వనురన్నారు. అదే కాకుండా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. అంగళ్లలో జరిగిన దాడులలో నాపై కేసు పెట్టకుండా కుట్రపూరిత రాజకీయం తెరలేపారని మండిపడ్డారు. నియోజకవర్గంలో దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు, అక్రమ ఇసుక రవాణా ఎక్కువైందని మండిపడ్డారు. టిడిపి హయాంలో నియోజకవర్గాన్ని రూ. 2వేల కోట్ల తో అభివృద్ధి చేశానని, తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు టిడిపి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని కోరారు. టిడిపి ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గురువారెడ్డి, నియోజకవర్గ ఫోల్ కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షులు నారాయణస్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, బి. కొత్తకోట టౌన్ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జి కనకంటి ప్రసాద్, రాజంపేట టిడిపి అధికార ప్రతినిధి మోటుకు శివ, టిడిపి మైనార్టీ నాయకులు ఎండి మస్తాన్, షమీ ఉల్లా, హుస్సేన్ ఖాన్, రియాజ్ అలీ ఖాన్, నాసిర్, జనసేన నాయకులు సాయినాథ్, షాకీర్, టిడిపి నాయకులు దేరింగుల నారాయణ, కుడుం రంజిత్ కుమార్, దేవుడు నాగరాజు, శిల్పా అంజి, బీరంగి ఆనంద్, గట్టు రెడ్డన్న, వెంకటనారాయణ, మహబూబ్ బాషా, బండి రమణ, జల్లా రామప్ప, రాంరెడ్డి, కాచిపల్లి నర్సింహులు, మనోహర్ నాయుడు, జగదీష్, జనసేన నాయకులు మనోహర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరులో మరుగుదొడ్లు నిర్మించండి



**దువ్వూరు, మేజర్ న్యూస్** :మండల కేంద్రమైన దువ్వూరులో మరుగుదొడ్లు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పేరుకే మండల కేంద్రమని నిత్యం వివిధ పనుల మీద, ప్రయాణాల మీద పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుంచి దువ్వూరుకు వస్తుంటారని, మరుగుదొడ్లు లేక నానా అవస్థలు పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. మగవారు అయితే ఏదో ఒకటి చాటు చేసుకుని మూత్రం వదులుతుంటారని, మరి మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు ప్రజాప్రతినిధులు దువ్వూరులో మరుగుదొడ్లపై దృష్టి పెట్టి వెంటనే నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే నంద్యాల రోడ్డులోని పోలీస్ స్టేషన్ సమీపంలో మురికి నీరు రోడ్డు పైన ప్రవహిస్తున్నాయని, చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారికి దుర్వాసన వస్తుందని, ఈ సమస్యను కూడా అధికారులు పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆంధ్ర క్రీడోత్సవాలను ప్రారంభం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అ న్నమయ్య జిల్లా ఓబుళవారిపల్లి మండలపరిధిలోని మంగంపేట ఏపిఆర్‌యస్ స్కూల్ క్రీడామైదానంలో ఆడదామా ఆంధ్ర క్రీడోత్సవాలను క్రీడల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఎమ్మార్వో, చిత్తూరు జిల్లా జి సి ఎస్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రమంతట నిర్వహిస్తున్న ఆడదామా ఆంధ్ర కార్యక్రమానికి విశేషస్పందన లభించిందన్నారు రాష్ట్రంలోని విద్యార్థిని విద్యార్థులకు, యువకుల పెంపొందించడానికి ఉత్సాహవంతుల తీర్చిదిద్దేందుకు గ్రామ,మండల,రాష్ట్ర స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు చక్కటి అవకాశం కల్పించిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, ఎంపీటీసీలు,సర్పంచులు, వార్డు మెంబర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఏఎన్ఎంలు, క్రీడా స్ఫూర్తి ఉన్న యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే సంక్షేమ పాలన



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** సైకిల్ కు ఓటేసి సంక్షేమ పాలనను పొందాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. మంగళవారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 41వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 3వవార్డు వైఎంఆర్ కాలనీ, టిబి రోడ్డు వీధులలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేస్తున్న ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, నాయకులు బచ్చల వీరప్రతాప్, స్థానిక నాయకులు ద్వారకచర్ల రాఘవరెడ్డి, ఈశ్వరరెడ్డి, పోలుక మునిశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పోలుక వెంకటరామిరెడ్డి, ద్వారసల గురివిరెడ్డి, ధనసుధన్ రెడ్డి, మునిశేఖరరెడ్డి మండాది మునిరెడ్డి, లాలుబాషా, ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ధనిరెడ్డి శేఖర్ రెడ్డి, ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, పల్లా శంకర్ నారాయణ, మార్తల గురివిరెడ్డి, బోనం గురివిరెడ్డి, మైనార్టీ నాయకులు గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు : సీఐ సురేష్ కుమార్

**కలికిరి మేజర్ న్యూస్** :మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సి ఐ సురేష్ ప్రజలను హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కలికిరి పోలీస్ స్టేషన్ అన్నమయ్య జిల్లా ఎస్పీ బి. కృష్ణ రావు ఐపీఎస్ , రాయచోటి డి.ఎస్.పి యస్.మహబూబ్ బాష ఉతర్వు మేరకు పి. సురేష్ కుమార్ రాబోయే ఎలక్షన్స్ దృష్ట్యా చేసిన సూచనలు. కలికిరి మండలంలో ఎవ్వరూ ఎలాంటి అసాంఘిక చర్యలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని, ఇసుక అక్రమ రవాణ జరపరాదని, పేకాట ఆడటం, కోళ్ళ పందేలు నిర్వహించడం, నాటుసారా వండటం మరియు అమ్మడం




చేయరాదని, బెల్ట్ షాపులు నిర్వహించి అమ్మకాలు జరపరాదని, రౌడీ షీటర్లు ఎలాంటి గొడవలు లేకుండా సత్ప్రవర్తనతో మెలగాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా వారిమీద చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. ఎవ్వరైనా అనుమానితులు కానీ, గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే తప్పకుండా కలికిరి ఎస్ఐ - 9440796746, వాయల్పాడు సీఐ - 9440796714 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం ప్రొద్దుటూరు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. కొద్ది సేపు ఎమ్మెల్యే బ్యాటింగ్, బౌలింగ్ చేశారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మహిళా నాయకురాళ్లు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం ప్రొద్దుటూరు మండలం చౌటపల్లి పంచాయతీలో శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం ప్రొద్దుటూరు మండల పార్టీ ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, చౌట పల్లె పంచాయతీ సర్పంచ్ చంద్ర ఓబుల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు పాల్గొన్న క్రీడాకారులతో కొద్ది సేపు సరదాగా క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కన్వీనర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీరం ఐఐటి ర్యాంకర్ల, ప్రస్తుత విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**చెన్నూరు మేజర్ న్యూస్:**బీరం విద్యా పరిమళాన్ని దేశ నలుమూలల వ్యాపింప చేసిన బీరం విద్యా కుసుమాలతో ప్రస్తుత విద్యార్థులకు బీరం యాజమాన్యం చర్చాగోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల చైర్మన్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రారంభించిన మొదటి బ్యాచ్ తోనే 16 ఐఐటి ర్యాంకులు సాధించినటువంటి ఏకైక కళాశాల బీరం జూనియర్ కళాశాలని తెలియజేశారు. ఈ కళాశాలలో చదివి దేశంలోని ప్రముఖ ఐఐటీలలో సీట్లు సాధించినటువంటి విద్యార్థులైన వి.ఓబుల్ రెడ్డి,సి. మహిత్ కుమార్ రెడ్డి,కే. బాలాజీ,సి.నివాస్ కె.ఉమామహేశ్వర్,ఆర్.వి.ఎస్. ఆర్.రూపేష్ లు పాల్గొన్నారు. విద్యార్థులు తమ అనుభవాలను వారు ఉత్తమ ర్యాంకులను సాధించడానికి అవలంబించిన ప్రణాళికలను ప్రస్తుతం వారు అనుభవిస్తున్నటువంటి ఐఐటి జీవితం గురించి విద్యార్థులకు తెలియజేశారు. వారు ఈ రోజు ఇలాంటి స్థాయిలో ఉండడానికి నిరంతర కృషి చేసిన యాజమాన్య,ఉపాధ్యాయ బృందానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకి తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. వారు ఇంత ఉత్తమ ర్యాంకులు సాధించడానికి కారణం అయినటువంటి అన్ని విషయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. మొదటగా ఉపాధ్యాయులను గౌరవించి,వారు చెప్పేటువంటి విషయాలను శ్రద్ధగా ఆలకించి ఒక ప్రణాళిక బద్ధమైన సమయపాలన గావించి విద్యను అభ్యసించాలని తెలియజేశారు. ఒక నిర్దిష్టమైన ప్రణాళిక, చక్కటి విద్యా బోధన,అంకిత భావం కలిగిన యాజమాన్యం అనేది విద్యార్థులకు ఎంతో అవసరమని అలాంటి విద్య బోధనని,నిర్దిష్ట ప్రణాళికను అంకిత యాజమాన్యాన్ని కలిగిన ఏకైక కళాశాల బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల. కేవలం వారు ఈ కళాశాలలో అందించినటువంటి విద్యా బోధన కారణంగానే తాము ఇటువంటి ఉన్నత ర్యాంకులు సాధించి ఉత్తమ ఐఐటీ సంస్థల్లో సీట్లు సాధించామని తెలియచేసి తమ కళాశాల యాజమాన్యానికి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. నేడు మేము సగర్వంగా బీరం విద్యార్థులమని చాటి చెప్పున్నందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే ఇక్కడ చదువుతున్నటువంటి ప్రతి విద్యార్థి కూడా భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలను సాధించిఉత్తమ స్థాయిలో నిలవాలని వారు ఆశించారు. విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు తెలియజేసి వారికి ఇన్స్పిరేషన్ గా నిలిచారు. విద్యార్థులందరూ వారిని చూసి చాలా ఆనందపడ్డారు. భవిష్యత్తులో తాము వీరిలాగే విజేతలగా మారి తమ విద్యాసంస్థకు తలమానికంగా నిలుస్తామని విద్యార్థులు ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అలాగే తమ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి స్టార్ ఎస్ బ్యాచ్‌లో ఐఐటి సిలబస్ అభ్యసించినటువంటి విద్యార్థులు ఇంటర్మీడియట్ తర్వాత ఐఐటి ఎన్ఐటీలో తప్పకుండా సీట్ సాధిస్తారని అది మాగ్యారెంటీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బీరం స్వాతి,ప్రిన్సిపల్ శ్వేతా,కళాశాల ప్రిన్సిపాల్ హేమ్ చందర్,కళాశాల అధ్యాపకులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## నిధుల కొరతతో నత్తనడకన నాడు - నేడు పనులు

**- జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం ప్రారంభించిన 'నాడు-నేడు' పథకం నిధుల కొరతతో నత్తనడకన సాగుతోందని,ఇప్పటి వరకు 20 శాతం కూడా పనులు పూర్తి కాలేదని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్ ఆరోపించారు.మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాడు,నేడు పథకం అమలుపై మండిపడ్డారు.పార్టీ ఆదేశాల మేరకు మదనపల్లె నియోజకవర్గంలో పలు ప్రభుత్వం పాఠశాలు పరిశీలించిన మీదట వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ ఎక్కడ చూసినా పనులు అస్తవ్యస్తంగా మారాయని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను తన ఖాతాలో వేసుకుని కమిషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కక్కుర్తి పడుతోందన్నారు.27 నెలల క్రితం ప్రారంభమైన పనులు ఇప్పటికీ 20 శాతం కూడా పూర్తి కాలేదని,కేంద్రం నుంచి రూ.6000 కోట్లపైగా నిధులు వచ్చిన అందులో సుమారు 50% పైన వైసిపి నాయకులు జేబుల్లోకి చేరాయని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్భాటాల కోసం నిధులు మళ్లించి పనులు నిలిచిపోతున్నాయని మండిపడ్డారు.మెటీరియల్ కాంట్రాక్టర్లక చెల్లింపులు లేక పనులు చేసే నాధుడే కరువయ్యారన్నారు.మితిమీరిన అధికార నేతల జోక్యం కారణంగా పనుల్లో జాప్యం జరుగుతోందన్నారు.చాలా చోట్ల అరకొరగా వచ్చిన నిధులు పిల్లర్ల వరకే సరిపోయాయి.నిధుల కొరతతో గది నిర్మాణం ముందుకు వెళ్లలేదని,ఫలితంగా విద్యార్థులు చెట్ల కింద విద్య అభ్యసిస్తున్నారు.ఇసుక,సిమెంట్ కూడా సకాలంలో రాక పనులు జరగడంలేదు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు-నేడు రంగులు చేయడానికే పరిమితమయిందని,పైన పటారం..లోన లోటారం అన్న చందగా మారిందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

## మానవాళి కోసమే గాయత్రి మహా యజ్ఞం



**వల్లూరు మేజర్ న్యూస్:** లోక కళ్యాణార్థం మండల కేంద్రమైన వల్లూరు వద్ద పుష్పగిరి రోడ్డులో నెలకొల్పిన శ్రీ వేద మాత గాయత్రి చార్టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం మహా యజ్ఞాన్ని నిర్వహించారు. అఖిల గాయత్రి విశ్వ పరివార్ వ్యవస్థాపకులు వేదమూర్తి తపోనిష్ట పండిత శ్రీరామ ఆచార్య పరివేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున గాయత్రి మహా యజ్ఞంలో మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తి గీతాలు ఆలాపనతో కొనసాగింది.

## యువత క్రీడల్లో నైపుణ్యం సాధించాలి



**రాజుపాళెంమేజర్ న్యూస్:**యువత క్రీడా పోటీల్లో మంచి నైపుణ్యం సాధించి రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావాలని ఇంచార్జి ఎంపీపీ ఎస్ ఏ నారాయణరెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం అర్కటవేముల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆడదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఈ క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం వల్ల పల్లెల్లో సందడి వాతావరణం నెలకొని ఉందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆడదాంఆంధ్రాఎంతగానోఉపయోగపడుతుందన్నారు. ఇప్పుడు నిర్వహిస్తున్న క్రీడల్లోపోటీ తత్వంతో ఆడి రాజుపాళెం మండలానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని కూడా అందజేశారు. మండల స్పెషల్అధికారి రాఘవేంద్ర కుమార్ ఎంపీడీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ క్రికెట్ తో పాటు బ్యాడ్మింటన్, కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను ఆయా గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి షాకీర్ అలీ ఖాన్, ఎంపిటిసి సభ్యుడు శివ నాగిరెడ్డి, సర్పంచ్ ప్రభావతి పంచాయతీ కార్యదర్శి సురేంద్ర మండల వైసీపీ యువ నాయకుడు గౌతమ్ రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు

## ఆడుదాం ఆంధ్రకు విశేష స్పందన...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :**ములకలచెరువు మండలంలో మంగళవారం ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి క్రీడాకారుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ములకలచెరువులో ఎస్సై గాయత్రి, ఎంపీపీ సాయి లీల, మండల వైకాపా కన్వీనర్ మాధవరెడ్డి, సర్పంచ్ రహ్మత్ బీ, ఎంపీడీవో పోలప్పలు, కోనేటివారిపల్లిలో సర్పంచ్ జయచంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులతో పాటు మారుమూల ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభ గుర్తించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఐక్యత భావం పెంపొందుతుందన్నారు. ఈ సందర్భంగా మండల సచివాలయాల పరిధిలోని పాఠశాలల్లో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్, కోకో పోటీలు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు క్రీడల్లో పాల్గొని వారిని ఉత్తేజపరిచారు.

## కృపా కాలనీలో సర్వ మతాల మధ్య క్రిస్మస్ వేడుకలు

**- పేదలకు చీరలు పంపిణీ చేసిన హిందూ, ముస్లిం, క్రైస్తవ నాయకులు..**
**- క్రీస్తు జననం లోకానికి వెలుగు - బంగారు నాగయ్య**



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ వ్యూస్:**కడప నగరం 48 డివిజన్ కృపా కాలనీ నందు న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ గార్ల ఆధ్వర్యంలో క్రీస్తు జన్మదిన వేడుకలు అన్ని మతాలవారు కలిసికట్టుగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు డివిజన్ ఇంచార్జ్ బంగారు నాగయ్య యాదవ్, కే.క్రిష్ణ స్వామి, బేడ బుడగజంగం జిల్లా నాయకులు డి.శ్రీరాములు, సమాజ సేవకుడు ఖాజా హుసేన్ హాజరై సర్వ మతాలకు నిలయం కడప అని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హిందూ, ముస్లిం, క్రైస్తవ నాయకులు కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి, పేదలకు చీరలు పండ్లు పంపిణీ చేశారు. బంగారు నాగయ్య మాట్లాడుతూ క్రీస్తు జన్మదిన శుభవార్త మొదట గొర్రెల కాపరులకే ఆ వెలుగు చూసే భాగ్యం లభించిందని, ఈ పేదల మధ్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం నాకెంతో అదృష్టమని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసికట్టుగా ఉండేదే నిజమైన క్రిస్మస్ అని కొనియాడారు. అదే విధంగా ఈ కృపా కాలనీలో పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మలు సమాజ సేవతోపాటు, దైవ కార్యక్రమాలు ఎన్నో చేస్తూ ప్రజల క్షేమం కొరకు నిత్యము ప్రార్థనలు జరిపిస్తూనే, ఇక్కడికి అన్ని మతాల వారిని ఆహ్వానించి పేద ప్రజల మధ్య ఈ క్రిస్మస్ పండుగను జరిపించడం అభినందనీయమని అన్నారు. దైవజనులు పి.మహేష్ మాట్లాడుతూ సర్వ మానవాళిని పాపం నుండి విడిపించడానికి క్రీస్తు జన్మించాడని వాక్య సందేశం అందించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులు క్రిస్మస్ నృత్యాలు చేసి, క్రిస్మస్ తాత, దేవదూత వస్త్రాలతో వచ్చిన భక్తులందరినీ అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు పి.రవితేజ, యస్.విమల, శ్రావణి, సరళ, రోజా, అగస్టిన్, సమాధానమ్మ, లీలావతి, శాంతిరాజు, అశోక్ ఈ క్రిస్మస్ వేడుకలకు పట్టణ నలుమూలల నుంచి అనేక మంది భక్తులు పాల్గొని పండుగ వేడుకల్లో క్రీస్తు ఆశీస్సులు పొందుకున్నారు.

## ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీయడమే ఆడదాం ఆంధ్రా

**-క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి..**

**కమలాపురం మేజర్ న్యూస్:**క్రీడాకారులోని ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన కమలాపురంలోని శ్రీ బాలయోగి గురుకుల పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు, క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, క్రికెట్ పోటీల్లో ముందుగా ఇరుజట్లకు టాస్ వేసి ఎమ్మెల్యే మొదటి బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద ఎత్తున రాష్ట్రంలో క్రీడలకు సంబంధించి 35 లక్షలు వ్యాయామ క్రీడలకు 15 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు, రాష్ట్రస్థాయిలో క్రీడలను వీక్షించడానికి 85 లక్షల మంది పేర్లను నమోదు చేసుకున్నారు అన్నారు, ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ముందుకు వెళ్తున్నారు అన్నారు. క్రికెట్, బ్యాట్మెంటన్ ,వాలీబాల్, కబడ్డీ, కోకో ఆటలలో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యం అన్నారు. సచివాలయం, మండల స్థాయి, జిల్లా, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడా పోటీలు జరుగుతాయి అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పారితోషకాలతో కలిపి అదనంగా సొంత నిధులతో ప్రథమ బహుమతి లక్ష, రెండవ బహుమతి రూ 50 వేలు, మూడవ బహుమతి రూ 25 వేలు అందిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. క్రీడాకారులకు అన్ని రకాల క్రీడా కిట్లను అందించారు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ యదుభూషణ్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ రాముడు, మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, ఎంపీడీవో జ్యోతి, ఈవోపీఆర్డి శారద, వైసిపి మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోల్లా శ్రీనివాసులు రెడ్డి, మండలంలోని ప్రజాపతినిధులు ,గ్రామ సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అందరి ఆట,ఆడేద్దాం, అదిరేలా, ఆడుదాం ఆంధ్ర



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి విచ్చేసి, విద్యార్థి విద్యార్థినీలతో కలిసి క్రికెట్, వాలీబాల్,షటిల్, కబడ్డీ, పోటీలను ప్రారంభించారు.అనంతరం వారితో కలిసి పాటలు,ఆటలు ఆడిన అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర అనేది సచివాలయ స్థాయి నుండి మొదలు కొని రాష్ట్రస్థాయి వరకు జరిగే ఆంధ్రప్రదేశ్ యొక్క మొట్టమొదటి రాష్ట్రవ్యాప్త క్రీడా మహోత్సవం అని జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు.ఆ తర్వాత మన సమాజంలో జీవనశైలి సంబంధిత రుగ్మతులు పెరుగుతున్నా యని గ్రహించారు. వ్యాధులు నివారించడానికి ఉత్తమ మార్గాల్లో ఒకటి వ్యాయామం, క్రీడల్లో పాల్గొనడం,ఈ క్రీడల పండుగ ద్వారా అట్టడుగు స్థాయి నుండి జీవనశైలి కొనసాగించి అలవాటును అమర్చుకోవాలని అలాగే మహిళలు , బాలికలు క్రీడపై ఆసక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో వారికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఏపీటీడీసీ డైరెక్టర్ మండల నాగేంద్ర,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ముజీబ్,మర్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు,మండల కన్వీనర్ చెవు శ్రీనివాసులురెడ్డి,జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ,సర్పంచ్ శివయ్య,ఉప సర్పంచ్ తోట శివ సాయి,అర్వీ రమణ,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ సభ్యులు తుమ్మల సురేష్,ఎంపీటీసీ మల్లి,పట్టణ అధ్యక్షుడు రమేష్,వైస్సార్సీపీ నాయకులు, ప్రతాప్ రెడ్డి, నగిరిపాడు శివారెడ్డి,నందభాల,ఎక్స్ జడ్పీటీసీ రాజేశ్వరమ్మ, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం

### - జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:**క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుందని జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ క్రీడా మైదానం, బక్కన్నగారిపల్లి సచివాలయం వద్ద ఎంపిడిఓ దివిజ సంపతి ఆధ్వర్యంలో ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ లు హాజరయ్యారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో క్రికెట్ ఆడి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ వివిధ క్రీడాల ద్వారా ప్రతి ఒక్కరి నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటిలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ముగ్గుల పోటిల్లో రాణించి ప్రతిభ చూపిన వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. క్రీడా స్ఫూర్తిని, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, ఎంఇఓలు వీరారెడ్డి, స్టాలిన్ ఐజాక్, పంచాయతీ ఈఓ సుబ్బారెడ్డి, కోఆప్షన్ అస్సానయ్య, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, బాబా షరీఫ్, ఖాన్, భారతీ, వరాలమ్మ, సర్పంచ్ మల్లయ్య, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో బలిజలకు ఒరిగిందేమిలేదు

### -బలిజలకు ఏ పార్టీ ఏం చేసిందో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ వద్ద చర్చకు సిద్ధంమా ?



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** బలిజలు వైసిపీ తోనే అని ఆడా చైర్మన్ గురుమోహన్ మాట్లాడటం హాస్య స్పదంగా ఉందనీ టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి హరి ప్రసాద్ అన్నారు మంగళవారం హరి టవర్స్ లో బలిజ సంఘం నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కొంతమంది బలిజలు వాస్తవాలు మాట్లాడితే అది సహించలేని వైసిపి నాయకులు సిగ్గులేకుండా మీడియా సమావేశం పెట్టి విమర్శించడం దురదృష్టకరం అని తెలిపారు.వైసిపి బలిజలకు ఏమి చేయకపోవడంతోనే వైసిపికి సహకరించవద్దని వారు అన్నారు ముమ్మాటికి వాస్తవం వైసీపీలో ఆడా చైర్మన్ బలిజలకు రావడానికి కారణం టీడీపీ కాదా అని ఆయన అన్నారు.గతంలో బలిజలకు ఆడా చైర్మన్ పదవి ఇచ్చింది చంద్రబాబు కాబట్టే వైసిపీ ప్రభుత్వం నీకు ఆడా చైర్మన్ ఇచ్చింది వాస్తవం కాదా బలిజలకు ఏ పార్టీ ఏం చేసిందో కడపలోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ వద్ద చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. ఎన్నో పదవులు అలంకరించిన సీనియర్ నాయకులు సి. రామచంద్రయ్య పదవి కేవలం అలంకార ప్రాయంగ మార్చేసిన ఘనత వైసిపీ ది కేవలం ఎమ్మెల్సి పదవి తిరుమల దర్శనాలకు మాత్రమే పనికి వస్తుందన్నారు. 2014 లో బలిజల ను బీసీ లలో చేర్చడానికి బీసీ కమిషన్ వస్తే డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, నాయి బ్రాహ్మణ సంఘం యానాదయ్య తో కుర్చుని ధర్నా చేసింది వైసిపీ కదా అని ప్రశ్నించారు.కడపలో సర్కిల్ ఇన్స్పెక్టర్ స్థాయి పోలీస్ అధికారిపై దాడి చేసి ఆయనపైనే తిరిగి కేసు పెట్టినప్పుడు మీరందరూ ఎక్కడున్నారు ఎందుకు స్పందించలేదు బలిజలు ఏమీ చేయని వైసీపీ పార్టీలో ఉండడం సిగ్గుగా లేదా అన్నారు.కాని మూడు సార్లు తమ సామజిక వర్గానికి ఇచ్చుకున్న ఘనత మీ జగన్ ది నామినేటెడ్ పదవులు మాత్రం ఒక సామజిక వర్గానికి నామమాత్రపు పదవులు మాత్రం బలిజలకు ఇచ్చారు ఇప్పటికైనా కడపలో బలిజలు మేల్కొని బయటికి రావాలి.లేకుంటే పల్లకీలు మోయాల్సి వస్తుందన్నారు.కాబట్టి ఏదైనా మేలు జరగాలంటే టిడిపితో సాధ్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు గోపిశెట్టి నాగరాజు తోట రామచంద్రయ్య ,కావాలి కళ్యాణ రామ్మూర్తి గంధం ప్రసాద్ ,వేమన శ్రీనివాసులు, దండు సుబ్బరాయుడు, మాదినేని బాలకృష్ణ, తిరుమల శెట్టి సుబ్బరాయుడు, సూంగలూరు నాగరాజు కొత్తపల్లె వెంకటయ్య ,గల్లా సుబ్బరాయుడు ,దండు అశోక్ కుమార్ ,గాలి ఆంజనేయులు, బాలిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

### సూర్య
### పాఠకులకు విజ్ఞప్తి

**సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.**

**9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.**

**అభిప్రాయాలు పంపదలిస్తే...**

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

**వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు**

**8074010854,9885404140**

**ఈ నెంబర్లకు సంప్రదించండి**


# విలేఖరులు కావలెను

**17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.**

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్

**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522






## పునః నిర్మాణంలో ఉన్న ఆలయ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### -ప్రత్యేక పూజలలో జిల్లా కలెక్టర్ ,పాడ ఓ ఎస్ డి

**చక్రాయపేట మేజర్ న్యూస్:** చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రము లో మంగళవారం కడప జిల్లా కలెక్టర్ శ్రీ విజయ్ రామరాజు , పాడా ఓఎస్డి శ్రీ అనిల్ కుమార్ రెడ్డి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి,ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.పునః నిర్మాణంలో వున్న ఆలయాన్ని సందర్శించి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ మరియు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశులు, వేంపల్లి జెడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, డి ఈ గంగయ్య,తహసీల్దార్ రాజసింహ నరేంద్ర, ఏఈ నిఖిల్, మాజీ చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్, కావలి కృష్ణ తేజ, సంబంధిత అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు.

## బలిజలకు మేలు చేసిన పార్టీ టిడిపి

### - వివిధ పదవుల్లో బలిజ కాపులకు ప్రాధాన్యత

### - టిడిపి యువనేత పోతిరెడ్డి శివ

**వేంపల్లె మేజర్ న్యూస్:**బలిజ కాపులకు మేలు చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఇడుపులపాయ టిడిపి క్లస్టర్ ఇంఛార్జి, యువనేత పోతిరెడ్డి శివ అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. టిడిపి బలిజలకు ఎల్లవేళలా అండగా నిలిచిందన్నారు. అయితే వైకాపా నేతలు టిడిపి ఏమి చేయలేదని ఆరోపించడం సిగ్గు చేటు అన్నారు. ప్రస్తుతం వైకాపా ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్యను మొదట రాజ్యసభ, మంత్రి, ఎమ్మెల్సీ పదవులు కల్పించింది టిడిపి నేనని గుర్తు చేశారు. అలాగే టిడిపి ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి బలిజలకు కేటాయించడం జరిగిందన్నారు. వేంపల్లెలోని వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం, గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్లుగా బలిజ కులస్థులకు అవకాశం కల్పించింది కూడా తెలుగుదేశం పార్టీనే అన్నారు. మండలంలోని ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి గ్రామాల్లో అధికశాతం బలిజ కాపులే ఉన్నారని, కనీస అవసరాలు లేవని, సరైన రోడ్లు, పొలాలకు వెళ్లేందుకు రహదారులు లేవని ధ్వజమెత్తారు. వైకాపాకు బలిజ కాపులపై నిజంగా ప్రేమ ఉంటే.. సౌకర్యాలు ఎందుకు కల్పించలేదో చెప్పాలని ప్రశ్నించారు. వైకాపా పార్టీలో ఉన్న బలిజ నేతలు టిడిపిపై ఏడ్చే కంటే కులాభివృద్ధి కోసం, ప్రజలు మెచ్చుకొనేలా తమ అధికారాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిపి చెంద్రాయుడు, కావలి భాను కిరణ్, పోతిరెడ్డి నర్సింహులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం...



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ యొక్క 99 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం బీరంగి గ్రామంలోని మరవపల్లి నందు గ్రామ శాఖ కార్యదర్శి పి.నారాయణస్వామి పార్టీ జెండాను ఎగురవేశారు. అలాగే పట్టణంలోని జ్యోతి చౌక్ ఆ పార్టీ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, అరుణ, పతాకాన్ని ఎగురవేశారు. ఇటీవల మరణించిన సిపిఐ నాయకులు ఎస్.అక్బర్ సాబ్,ఎస్.మహమ్మద్ ఖాసిం, ఎస్.శంషుద్దీన్ లకు ఎర్రజెండా నీడన ఒరిగిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.సిపిఐ జిందాబాద్, విప్లవం వర్ధిల్లాలని, ఇంక్వి లాబ్ జిందాబాద్, క్యాపిటలిజం నశించాలని,సోషలిజం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు యస్.బషీర్ ఖాన్,మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ పాలకుల నిర్బంధకాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భించిందని,గడచిన 98 ఏళ్ల కాలంలో ఎన్నో విరోచిత పోరాటాలు, మహోన్నత త్యాగాలు, మహత్తర విజయాలకు సిపిఐ ప్రతీకగా నిలిచిందన్నారు.అనేక కుట్రలు, కుతంత్రాలు, దేశద్రోహ ఆరోపణలు ఎదు ర్కోవడమే కాకుండా ఎందరో నేతలు జైలుకు వెళ్లడం, ఉరికంబం ఎక్కడం ద్వారా స్వాతంత్ర్య సమరంలో అగ్రభాగాన ఉండి పోరాడిన చరిత్ర సిపిఐకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జి.రఘునాథ్ పి.నారాయణస్వామి, సిపిఐ మండల నాయ కులు హెచ్.షమీవుల్లా, ఎం.అసరఫ్అలీ, ఎస్.తంబ య్యశెట్టి, యస్.ఖాదర్ బాషా, ఎం.గంగులప్ప,శ్రీరాములు, నరసింహులు, లక్ష్మన్న, ఉత్తన్న, మంజునాథ్, హబీబ్, గంగాధర్, మస్తాన్, శంకరమ్మ, గంగులమ్మ, వెంకటేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సామర్థ్యాలను నిరూపించేందుకు చక్కని వేదిక ఆడుదాం ఆంధ్ర

– ఆర్డీఒ ఎం.ఎస్.మురళి,మునిసిపల్ ఛైర్పర్సన్ మనూజ రెడ్డి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** విద్యార్థులు,క్రీడాకారులు తమ క్రీడా సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు చక్కని వేదికగా ఆడుదాం ఆంధ్ర అని,ఇందులో ప్రతిభను చాటి చెప్పాలని మదనపల్లె మునిసిపల్ ఛైర్పర్సన్ మనూజ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం మునిసిపల్ కమీషనర్ ప్రమీల ఆధ్వర్యంలో స్థానిక బీటి కళాశాల హాకీ గ్రౌండ్ నందు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జరిగింది.ఇందులో 8209 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా అందులో బాలురు 4722 మంది,బాలికలు 3847 మంది వున్నారు.మొత్తం 916 టీమ్స్ ను ఏర్పాటు చేశారు.వీటిలో క్రికెట్,బాడ్మింటన్,కబడ్డీ,కోకో,వాలీబాల్ క్రీడా పోటీలు జరగనున్నాయి.ఈ సందర్భంగా మనూజ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో ఆసక్తి చూపే విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరు చక్కగా ఆడి మదనపల్లికి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కోరారు.అనంతరం ఆర్డీఓ మురళి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని చాటి చెబుతూ తమలో దాగిన ప్రతిభని చాటు కోవాలన్నారు.అనంతరం క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వైస్ చైర్మన్లు నూర్ అజాం,జింక చలపతి,కౌన్సిలర్లు ఎస్.వి.రమణ,కరీముల్లా,ఈశ్వర్ నాయక్ సుగుణ ఆంజనేయులు,రాజేష్,బాల గంగాధర్ రెడ్డి,సాయి శేఖర్ రెడ్డి,రామిశెట్టి శివయ్య,ఇర్ఫాన్ ఖాన్,రఫీక్ అహ్మద్,కో–ఆప్షన్ మెంబర్ అబ్రహం అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పీడీలు,మున్సిపల్ అధికారులు,పీఈటీలు,సచివాలయం సిబ్బంది,క్రీడాకారులు పాల్గొన్నారు.

# అన్నదానం కార్యక్రమం



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్ :** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ పౌర్ణమి సందర్భంగా మంగళవారంస్థానిక మైదుకూరు రోడ్డు లోని టూ టౌన్ బైపాస్ వద్ద గల శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మతల్లి చెట్టు వద్ద దాదాపు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగాపాల్గొన్న ప్రజలు గత 2 సంవత్సరములుగా ఎంతో మందికి ఆకలి తీర్చిన గొప్ప వ్యక్తి చల్లా రాజగోపాల్ యాదవ్ అని తెలిపారు.

# ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి




**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 26వ తేదీ నాడు మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త సమ్మె మొదటి రోజులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రాయచోటిమున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి ప్రజాసంఘాలతో కలసి ర్యాలీని ప్రారంభించి బస్టాండ్ మీదుగా బంగ్లా చేరుకుని మానవహారం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మెకు సీఐటీయూ కమిటి నుండి ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన సీఐటీయూ జిల్లా ఉఫాధ్యక్షుడు వెంకట్రామయ్య మాట్లాడుతూ గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా మున్సిపల్ ఉద్యోగ–కార్మికులు తమ సమస్యల పరిష్కారం చేయాలని ప్రభుత్వ పెద్దలకు అభ్యర్థించి, వినతులు సమర్పించినా పరిష్కారం కానందున విసిగి వేసారి పోయిన కార్మికులు ఈ దినము నుండి సమ్మెబాట పట్టవలసి వచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా ఒక సంవత్సరం ఓపిక పట్టండి మన ప్రభుత్వం వచ్చిన 6 నెలల లోపే కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మి కులందరిని రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం చెల్లి స్తామని చెప్పిన మాటను గాలికి వది లేశారని, కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జీ.వో.ఆర్.టి నెంబర్ 30 ప్రకారం పంపు ఆపరేటర్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్స్, వర్క్ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, ఆఫీసు నిర్వహణ కార్మికు లకు వేతనాలు పెంచుతామని చెప్పి, మూడేళ్లుగా హామీలతోనే సరిపెడుతున్నారు. అలాగే 10 నుండి 15 ఏళ్లుగా నైపుణ్యంతో కూడిన పనులు నిర్వహి స్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం దగా చేస్తున్నదని, మున్సిపల్ కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలుకి నోచుకోవడం లేదు. పట్టణాల విస్తీర్ణం, జనాభా పెరుగుదల దృష్ట్యా కార్మికులను పెంచడం లేదని, విశ్వ విపత్తు కరోనా సందర్భంగా తీసుకున్న అదనపు సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదని వాపోయారు. సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామన్న హామీని విస్మరించారని, ఈ సమ్మెతోనైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని మునిసిపల్ కార్మిక నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, చెన్నయ్య, సిద్దయ్య, శిద్దముల్లు, రవికుమార్, వెంకటరమణ, మంగమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన మండల అధికారులు



**దువ్వూరు, మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడదాం ఆంధ్ర క్రీడలను ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్ , ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ రమాకుమారి, ఎస్సై శ్రీనివాసులు కలిసి క్రీడా పోటీలను చింతకుంటలో ప్రారంభించారు. మంగళవారం ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పోటీలలో బాగా ఆటలు ఆడి మంచి బహుమతులు పొందాలని క్రీడాకారులకు తెలిపారు. మండలములోని అన్ని గ్రామ సచివాలయాల యందు ఆడుదాం ఆంధ్ర పోటీలు జరిగాయి. మండల కేంద్రమైన దువ్వూరులో స్థానిక సర్పంచ్ చెన్నా రాయుడు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నాగేంద్రబాబు, మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నాయకులు, ఆయా పాఠశాలల పిఈటీ లు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, పంచాయతీ ఆఫీస్ సిబ్బంది, వాలంటీర్స్, ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

– అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల న్యాయ పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ కోరారు. మంగళవారం బి.కొత్తకోటలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద మొలకలచెరువు, పిటిఎం, బి. కొత్తకోట మండలాలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేందుకుటిడిపిఅధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, నియోజకవర్గ పరిశీలకులు గురువారెడ్డి, నియోజకవర్గ ఫోల్ కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కనకంటి ప్రసాద్, రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుకుమార్, మాజీ ఎంపీటీసీ సిద్ధప్ప నాయుడు, రాజంపేట టిడిపి అధికార ప్రతినిధి మొటుకు శివ, మాజీ ఉపసర్పంచ్ సమీఉల్లా, టిడిపి నాయకులు ఆనంద రెడ్డి, కుడుం రంజిత్ కుమార్, శిల్ప అంజి, బీరంగి ఆనంద్, శీతోలపల్లి రెడ్డప్ప, టిడిపి నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వేగవంతంగా విద్యుత్ ఏర్పాటు చేసిన పంజం బ్రదర్స్, జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట గ్రామపంచాయతీ ఫారం దగ్గర ఎస్టీ కొత్త కాలనీ గత కొద్ది రోజులుగా కొత్త గృహాలకు కరెంటు లేక చాలా ఇబ్బంది పడుతూ ఉండేవారు గ్రామస్తులు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి బ్రదర్స్ పంజం వేణుగోపాల్ రెడ్డికి దృష్టి కి తీసుకొని వెళ్ళగా హుటాహుటిన కరెంట్ అధికారులతో మాట్లాడి మంగళవారం గృహాలకు విద్యుత్ ఏర్పాటు చేసారు .గ్రామస్తులు వేణుగోపాల్ రెడ్డి కి జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు లతో పాటు, వైసీపీ గిరిజన నాయకులు చంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.



## సందడిగా మొదలైన ఆడదాం ఆంధ్రా

### పోటీలను ప్రారంభించిన ఎంపీడీవో జయశ్రీ.



**వల్లూరు మేజర్ న్యూస్ :** గంగయపల్లి లోని ఏపీ మోడల్ స్కూల్ ఆవరణంలో ఆడుదాం ఆంధ్రాక్రీడా పోటీలలో భాగంగా ముందుగా ఎంపీడీవో పి జయశ్రీ మొదటిగా క్రికెట్ బ్యాటింగ్ చేశారు. మంగళవారం సందడిగా క్రీడా పోటీలు ప్రారంభించారు. ప్రజా ప్రతినిధులు, సచివాలయం ఉద్యోగులు, క్రీడాకారులు, ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రీడలకు సంబంధించిన కిట్లను అందించడమే కాకుండా వారికి అవసరమైన సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ ఆడదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా సచివాలయ పరిధిలో నుంచి గెలుపొందిన వారిని మండల స్థాయికి, మండల స్థాయి నుంచి, జిల్లాస్థాయికి, జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం జరుగుతుందన్నారు, క్రీడల్లో వల్లూరు మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు, మండల అధికారులు, తహసిల్దార్ శంకర్రావు, ఈఓపిఆర్డి ప్రసాద్, మండల వైసిపి కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, వల్లూరు సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి, నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..



## వైకాపా లోనే బలిజలకు సంచిత న్యాయం

### రాయలసీమ అధ్యక్షులు ఎస్వి రాము



**కడప మేజర్ న్యూస్ :** వైకాపాలో బలిజలకు సముచిత న్యాయం లభిస్తుందని రాయలసీమ బలిజ సంక్షేమ ఐక్య పోరాట సమితి రాయలసీమ అధ్యక్షులు ఎస్వి రాము అన్నారు మంగళవారం ఈ సందర్భంగా కడప నగరం తన నివాసంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ కొంతమంది బలిజ సంఘం నేతలు వైకాపాకు ఓట్లు వేయడం అని చెప్పడం బలిజలను అవమానించడమే అని అన్నారు ఇలాంటి ప్రకటనలు బలిజ సంఘం పేరుతో సోషల్ మీడియాపత్రికలలో ఎక్కడ తప్పే అవుతుందన్నారు. బలిజల మనోభావాలును దెబ్బ తీయడం ఏమిసరి కాదన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని సామాజిక వర్గాల కు మేలు చేసేలా చర్యలు తీసుకున్నారని స్పష్టం చేశారు బలిజలకు టీడీపీ బోర్డు మెంబరు, ఫారెస్ట్ డైరెక్టర్, డిప్యూటీ మేయరు, ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, డిప్యూటీ సీఎం అంజాద్ భాష, ఎంపీ అవినాష్ రెడ్డికి, మేయర్ సురేష్ బాబు లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరసింహులు, సెక్రటరీ సాంబశివయ్య, బి శీను పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో మంగళవారం వికసిద్భారత్ సంకల్పయాత్ర బురకాయలకోటలో పంచాయతీలో నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందించే పథకాలను గురించి వివరిస్తూ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోపరేటివ్ కన్వీనర్ సెల్ జాయింట్ కన్వీనర్ బి గోపాల్ రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అన్నలదేవి మంగరాజు, మండల అధ్యక్షుడు పి.వి. జయరాం రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల రమేష్ ,యాత్ర కోఆర్డినేటర్ మనోహర్ గౌడ్ ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుధాకర్, భాస్కర్ రెడ్డి, బురకాయలకోట గ్రామ సర్పంచ్ విజయమ్మ , సెంట్రీ స్కూల్ సర్పంచ్ వెంకట రమణారెడ్డి, విస్డం పాఠశాల ప్రిన్సిపల్ సదాశివరెడ్డి మరియు ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడదాం ఆంధ్ర కార్యక్రమం





**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో మండల అధ్యక్షురాలు అలవలపాటి రమాదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా లింగాల మండలంలో మంగళవారం ఉదయం ప్రారంభించామన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రికెట్, కోకో, కబడ్డి, వాలీబాల్, ఆటలను ప్రారంభించామన్నారు. అలాగే గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు మండల స్థాయి నుండి నియోజకవర్గ సాయి వరకు నియోజకవర్గ జిల్లా స్థాయి వరకు జిల్లాస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఈ కార్యక్రమాలు జరిపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ నాథ్, ఎస్ఐ రవికుమార్, ఎమ్మార్వోలక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎమ్మార్వో త్రిబుల్ వన్ రెడ్డి, వెలిదండ్ల మల్లికార్జున్ రెడ్డి,సింగల్ విండ్ శ్రీనివాసులు రెడ్డి,జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులు, మండల అధికారులు,పోలీస్ సిబ్బంది,మండల నాయకులు,సచివాలయ సిబ్బంది, వాలంటరీలు,పెద్ద ఎత్తున ఈ ఆటల పోటీల్లో పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### – హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సిపిఐ 99వ వార్షికోత్సవ వేడుకలు సిపిఐ మదనపల్లి నియోజకవర్గ పరిధిలో మంగళవారం స్థానిక ఎస్టియు కార్యాలయం ముందు,కోళ్లబైలు కాలనీ,సిటియం ఎస్టి కాలని, వైయస్ఆర్ కాలనీ నందు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు పాల్గొన్నారు. ఈ సంద్భంగా పి.ఎల్.నరసింహులు మాట్లాడుతూ అక్టోబర్ విప్లవం స్ఫూర్తితో భారత దేశంలో మొదట భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ కాన్పూరులో ఆవిర్భవించిందని,పార్టీ పుట్టుకే దేశ విముక్తికోసమేనన్నారు. స్వాతంత్ర్య సంగ్రామం అలుపెరగని పోరాటం చేసిందని నాటి కమ్యునిస్టు మహనీయుల స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణ త్యాగాలు చేశారని, దేశానికి పూర్తి స్వాతంత్ర్యం కావాలని పోరాడింది సిపిఐ అన్నారు. నేడు పార్లమెంటులో అసెంబ్లీలో కమ్యూనిస్టులు లేకపోవడంతో ప్రజాసమస్యల పైన మాట్లాడే నాథుడే కరువయ్యాడన్నారు. చట్టసభ ల్లో కమ్యూనిస్టులు లేకపోవడం శ్రామిక ప్రజలకు నష్టం జరుగుతుందని,కేంద్రంలో బిజెపి ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతు తమ రాజకీయ ప్రయో జనం పొందుతుంధని,రాష్ట్రంలో ఉన్న మూడు ప్రధాన పార్టీలు మోడీ జపం చేస్తున్నాయని,కేవలం అధికార దాహంతో మోడీ చుట్టు తిరుగుతున్నా యన్నారు. ఇలాంటి నేపథ్యంలో కమ్యునిస్టు పార్టీల నాయకులు చట్టసభల్లో లేకపోతే ప్రధానంగా నష్టపోయేది శ్రామిక ప్రజలని"శ్రామిక ప్రజల ప్రయోజనమే కమ్యునిస్టుల ప్రయోజనం" అన్నారు. రాబోవు ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల ప్రాతినిధ్యం చట్టసభల్లో లేకపోతే శ్రామిక ప్రజలకు తీవ్రనష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సమితి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,నియోజకవర్గ కార్యదర్శి కె మురళి,కార్యవర్గ సభ్యులు తిరుమల,సూరి,మాధవ్,శోభ,పార్టీ నాయకులు చంద్రశేఖర్,రెడ్డెప్ప,గణి,అరవింద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కిన జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20 వ తేదీ నుండి చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టి తహసిల్దార్ కార్యాలయం వద్ద ఖాళీ గిన్నెలతో భిక్షాటన చేస్తూ నిరసన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి,రెగ్యులర్ చేయడమే కాకుండా సమాన పనికి సమాన వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నాడు-నేడు నుంచి పిల్లలకు చదువులకు అవసరమయ్యే అమ్మబడి, జగనన్న విద్యా కానుక, మధ్యాహ్న భోజనం,యూ డైస్ తదితర వాటిని ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన సమయాలలో మా విధులను పూర్తి చేస్తున్నామన్నారు. రూ. 10లక్షల రిటర్మెంట్ బెనిఫిట్ తో కూడిన గ్రాటివిటీ కల్పించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,ఈపీఎఫ్,ఈఎస్ఐ కార్డు సదు పాయాన్ని కల్పించాలని,పదవీ విరమణ వయస్సు 62కు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వచ్చేనెల ఆఖరి వరకు ఈకేవైసి చేసుకోవచ్చు

### – శ్రీసాయిరజిత గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రయిటర్ ఎమ్.రవికుమార్ రెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** వచ్చేనెల జనవరి 31వ తేదీ వరకు వంట గ్యాస్ లబ్ధిదారులు ఈకేవైసి చేసుకోవచ్చునని శ్రీసాయి రజిత గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రయిటర్ ఎమ్.రవికుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల డిసెంబర్ 31లోగా వంటగ్యాస్ కు సంబంధించి లబ్ధిదారులు ఈకేవైసి చేయించుకోవాలని కొన్ని ప్రచార మాధ్యమాల్లో రావడం ద్వారా లబ్ధిదారులు అధిక సంఖ్యలో వస్తున్నట్లు తెలిపారు. అయితే ఎవరూ ఎలాంటి అపోహలు లేకుండా వచ్చే జనవరి 31 లోపు తమ ఈకేవైసి చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. ఇంకా గడువు ఉన్నందున తొందర పడాల్సిన అవసరం లేదన్నారు.




## ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా



**అట్లూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తుందని బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ సుధా తెలిపారు. మండలకేంద్ర పరిధిలోని అట్లూరు క్రాస్ రోడ్డు అబ్బిరెడ్డి స్వామి గుడి వెనుక భాగాన మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో భాగంగా క్రికెట్ పోటీలను అట్లూరు మండలాధ్యక్షురాలు పొత్తపి రమాదేవి, సర్పంచ్ ఎల్లమ్మల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, దేహధారుద్యాన్ని పెంపొం దించుకోవచ్చు నన్నారు. అంతేగాక క్రీడాకారులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలను కల్పించి ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ ఏవో బాబు,ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డిరెడ్డయ్య, వైసిపిమండలపార్టీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్‌రెడ్డి,మాజీజెడ్పిటిసిఅందూరిరామ కృష్ణారెడ్డి, కొల్లు. వెంకట సుబ్బారెడ్డి ,ఎంపీటీసీ చిన్న ఎం.పి టిసి లక్ష్మమ్మ,వేణు,సర్పంచ్ రమణ, సర్పంచ్ గంగమ్మ, జెసిఎస్ కన్వీనర్ మల్లికార్జున్ రెడ్డి,గంగిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి , పొత్తపి పెంచలయ్య ,సెక్రటరీలు వెంకటసుబ్బయ్య , సుబ్బరాయుడు, ఆనందరావుశేఖర్ బాబు, స్రవంతి, సునందరెడ్డి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## కలసపాడులో ఘనంగా సిపిఐ 99 వ వార్షికోత్సవం



**కలసపాడు మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ 99 వ వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కలసపాడులో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరుపేదలు కూలీలు హమాలీలు ఆటో కార్మికుల హక్కుల కోసం సిపిఐ పార్టీ కృషి చేస్తుందని పేదల అభ్యున్నతికి పోరాటమే ఆయుధంగా పనిచేస్తున్న సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ పేదల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం దళిత నాయకుడు రాయప్ప ,సిపిఐ మండల కార్యదర్శి సహాయ కార్యదర్శి నారాయణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు ,సంఘం నాయకులు కాశయ్య దేవరాజు ఆటో యూనియన్ నాయకులు మహమ్మద్ రఫీ,సింగరాయపల్లె సుబ్బు సుబ్రహ్మణ్యం మౌలాలి నాయకులు సుబ్రహ్మణ్యం నాగశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకేపాటికి సంఘీభావం తెలిపిన ఎంపీపీ



**వీరబల్లి మేజర్ న్యూస్:** కలియుగ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడు మన ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ రెడ్డి ని ఒంటిమిట్ట పాదయాత్ర సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన వీరబల్లె ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి. ఆకెపాటి నీ గజమాలతో సత్కరించడమైనది. ఆయన తో పాటు సర్పంచ్ లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పళ్లెం గంటెలతో మోత మోగించి నిరసన తెలిపిన అంగన్వాడీలు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు పళ్ళెము మరియు గంటెతో మోగించుకుంటూ జీతాలు జీతాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ర్యాలీ చేసి, ఆర్టీసీ బస్టాండ్ లో మానవహారంగా నిలబడి పెద్ద ఎత్తున నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు యన్.భైరవ ప్రసాద్ మాట్లాడుతూ 15 రోజులుగా అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రోడ్లపై వచ్చి జగన్మోహన్ రెడ్డికి విన్నవించుకుంటూ ఉన్నా మూగి చెవిటి మాదిరిగా ఉన్నాడని అందులో భాగంగా పళ్ళెం గెంటతో పెద్ద ఎత్తున శబ్దం చేస్తూ జీతాలుపెంచుతావాతాడేపల్లికి రమ్మంటారా.. అనే నినాదంతో హెూరెత్తించారున్నారు .కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పింఛన్ సౌకర్యం పెంచాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ,పాత బకాయిలు వెంటనే ఇవ్వాలని, టిఏ,డీఏలు కాలనీ తదితర సమస్యలు వెంటనే తీర్చాలని అంగన్వాడీలు అంటే చులకన భావన ఉండకుండా జీతాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ మండల నాయకులు బోజ్జాచిన్నయ్య , ప్రాజెక్టు అధ్యక్షురాలు వినోద దేవి అంగన్వాడి మండల అధ్యక్షులు కార్యదర్శులు దస్తగిరిమ్మ రేణుకాదేవి ,జ్యోతి, స్వాతి రమాదేవి సిఐటియు మండల నాయకులు అంగన్వాడి టీచర్లు వర్కర్లు మినీ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా జీ.కే. నాగరాజు

రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలోని రాజంపేట రైల్వే స్టేషన్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా రాజంపేటకు చెందిన బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నటువంటి జీకే నాగరాజును అధికారికంగా నియమించడం జరిగింది ఈ సందర్భంగా వారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంటు జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు వారికి ఇచ్చిన బాధ్యతను పదిమందికి ఉపయోగపడే విధంగా సక్రమంగా వినియోగించుకొని పనిచేయాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పూర్వ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాసులు బిజెపి అధికార ప్రతినిధి పట్టపోగల ఆదినారాయణ బిజెపి పార్లమెంట్ నాయకుడు తోట నగేష్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు పి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమం కేవలం తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం

**-టిడిపి రాజంపేట పార్లమెంట్ నిర్వాహక కార్యదర్శి, సయ్యద్ మెహతా బేగం,**



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గంలో విస్తృతస్థాయి లో ప్రచారం తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం చేస్తున్నారు. ఈసందర్భంగా సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా ఏ ఒక్కరిని కలిసిన ఎవరి నోట విన్న కేవలం తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు మాట వినిపిస్తున్నదని ఆమె అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలు తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులయ్యారని రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు అత్యధిక మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వైసిపి గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందని వైసీపీ నాయకులను జగన్మోహన్ రెడ్డిని నమ్మడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా లేరని అందుకు నిదర్శనం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి వేయడం, అభివృద్ధిలో శూన్యం అని ఆమె అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆదేశానుసారం రైల్వే కోడూరు మండలం 7 వ వార్డ్, బూత్ నెంబర్ 81, 84, బాలాజీ నగర్, జగడం పల్లి, వినాయక నగర్ గ్రామాల నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరం మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో బాబు షూరిటీ ,భవిష్యత్తుకు గ్యారెంటీరాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యుత్తమ ప్రణాళిక అని అన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 50 ఏళు ఉన్న ప్రతి యువతి, మహిళకు రూ.1500 సాయం, జిల్లా పరిధిలో ఆడ బిడ్డలకు ఉచితంగా బస్సు ప్రయాణం. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ప్రతీ బిడ్డకు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితం. యువగళం పథకం కింద 20 లక్షల మందికి ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేల భృతి. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20,000 రూపాయల సాయం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలా అండగా నిలుస్తాం. ఇంటింటికీ మంచి నీటి పథకం ద్వారా ప్రతీ ఇంటికీ కుళాయి కనెక్షన్, పూర్ టు రిచ్ పథకం ద్వారా నిరుపేదల ఆర్థిక స్తోమతను పెంచే ప్రణాళికలను రూపొందిస్తాం. పథకాలను ఇంటింటికి తిరిగి ఒక్కొక్క కుటుంబంలో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారో వారిని గుర్తించి రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారి వారి కుటుంబాలకు ఎంతమందికి ఎంతెంత లబ్ధి చేకూరుతుందో వివరించి హామీ పత్రాలను అందజేస్తున్నారు.

## బలిజలకు అధిక ప్రాధాన్యమిచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** సామాజిక న్యాయం అంటే ఏమిటో చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. కడప జిల్లా పోరుమామిళ్లలో మంగళవారం ఆయన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బలిజలకు జగనే సీఎం ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 1978 నుంచి పిసిసి ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు బలిజ సామాజిక వర్గ నాయకుడు వంగవీటి మోహన్ రంగాను ప్రోత్సహించి విజయవాడ ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అన్నారు. 2004లో వైయస్సార్ అధికారంలో వచ్చాక బలిజ, కాపు సామాజిక వర్గానికి చెందిన ఎంతోమంది నాయకులకు ఎమ్మెల్యే, మంత్రి పదవులు ఇచ్చారు. అదే కోవాలో 2019లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గడిచిన నాలుగున్నర సంవత్సరంలో దాదాపు పదిమంది బలిజ కాపు సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలను మంత్రులుగా చేశారన్నారు. కడప జిల్లాలో రామచంద్రయ్య ఎమ్మెల్సీగా, సింగసాని గురు మోహన్ అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా, మర్రి రవికుమార్ రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గా, పోరుమామిళ్ళకు చెందిన నాకు ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్గా నియమించారన్నారు. బలిజ సామాజిక వర్గానికి మరింత రాజకీయ ప్రాధాన్యత ఇచ్చేందుకు సీఎం జగన్ కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. త్వరలోనే బలిజలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కానున్నదని మా నమ్మకం నువ్వే జగన్ అని అంటున్నారని కళ్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ నాయకులు వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్, గానుగపెంట సర్పంచ్ వీరభద్రుడు, రాళ్లపల్లి నరసింహులు, భూతప్ప, మద్దిలేటి, బండి వెంకటసుబ్బయ్య, మనోహర్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## కట్ట కింద మారెమ్మ తల్లిని దర్శించుకున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు మండలం నర్సోజికొట్టాల దగ్గర కట్ట కింద మారమ్మ తల్లి 25వ వార్షికోత్సవం సందర్భంగా మారెమ్మ తల్లిని, రంగనాయకుల స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డ మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి లు చండీ హెూమంలో పాల్గొని, కోలాటం తిలకించడం జరిగింది. మారెమ్మ తల్లి నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన భూపేష్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అంతేకాకుండా ఈ సంవత్సరం వర్షాలకు కురవక రైతన్నలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు ఆ చల్లని తల్లి దయతో ప్రతి ఒక్కరు బాగుండాలని కోరారు రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ఆ తల్లిని కోరుకున్నారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల బాధ్యులు నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ఐ ఎల్ చిన్న, నవీన్ రాయల్, దేవగుడి యూత్ పుల్లారెడ్డి. మోహన్ రెడ్డి రాయల్ కిరణ్ నాని,మల్లికార్జున, రాజారెడ్డి,మారెమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## ఆడుదాం ఆంధ్రా.. ఇది అందరి ఆట

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్‌లో గ్రామ, వార్డు సచివాలయస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పండగ వాతావం ణంలో క్రీడాసంబరాలు పులివెందుల మండలం అచ్చ వెల్లి గ్రామంలో ఎంపీటీసీ వేణు ఆధ్వర్యంలో మొదలయ్యాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది గ్రామ ప్రజలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎం కమ్మాల్దిన్నె మారమ్మ తల్లి పుట్టిన రోజు వేడుకలు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**ఘనంగా ఎం కమ్మల దీన్నే గ్రామంలో వెలిసిన దండు మారెమ్మ తల్లి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు మంగళవారం పౌర్ణమి కాలంతో గ్రామంలో అమ్మవారి తల్లి దర్శించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తుపాకుల పుల్లమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ మైలవరం మండలం ఎం కమ్మలు దీన్ని గ్రామం వహించిన శ్రీ దండు మారెమ్మ తల్లి దత్త పున్నమి వేడుకలు అమ్మవారి పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు అన్నదానము ప్రత్యేక పూజలు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు అమ్మవారికి కేక్ కట్ చేశారు అమ్మవారి కృపతో ప్రతి ఒక్కరు బాగుండాలని ఆమె చల్లని దీవెనలు ప్రతి ఒక్కరు అందుకోవాలని ఆమె కోరారు అమ్మవారి యొక్క మహిమ ప్రతి ఒక్కరికి తెలిసిందేనని ఆమె దయతో చుట్టుపక్కల గ్రామాల



ప్రజలు చల్ల ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మద్ది రమణయ్య సెక్రటరీ రామచంద్రుడు పవన్ కుమార్ టైలర్స్ శివ శంకర్ మరియు గ్రామస్తులు భక్తులు అందరూ పాల్గొన్నారు

## దివ్యాంగులకు దుప్పట్లు వితరణ

### - నగరిగుట్ట క్రైస్ట్ చర్చ్ పాస్టర్ యేసేబు

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:**యెహోవా దృష్టిలో సమాజంలో అత్యంత వెనుకబడ్డవర్గాలైన అనాథలు, పేదలు, దివ్యాంగులకు సేవచేయడం, ఆ దైవసేవతో సమానమని, దే వ ు ని ద ృ ష్ టి లో అందరూసమానమేనని, నిరుపేద



వికలాంగులుకూడా మనతోపాటు పండుగలు, ఉత్సవాలు నూతనోత్సాహాలతో జరుపుకునేందుకు మనవంతు చేయూతనందించాలని, అందులోభాగంగా క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు క్రిస్మస్ సందర్భంగా సహాయ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , తమ సంస్థ నిరుపేదల, అభాగ్యుల సంక్షేమానికి పునరంకితమై, భగవంతునిసేవతో పాటు, సమాజసేవాకార్యక్రమాలు కూడా విరివిగా నిర్వహిస్తున్నామని, నగరిగుట్ట క్రీస్తు సంఘం పాస్టర్ ఏసేబు పేర్కొన్నారు.పులివెందుల పట్టణం నగరిగుట్టలోని క్రీస్తుసంఘం చర్చిలో క్రిస్మస్ సందర్భంగా, బాక్సింగ్ డే ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో చర్చి ఫాదర్ ఏసేబు, వారి సతీమణి రాణి తదితరులు 30 మంది దివ్యాంగులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు ఆయురారోగ్యాలు ప్రాప్తించాలని , ప్రత్యేకస్వస్థత ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వికలాంగ సేవకుడు జనార్ధన్ రెడ్డి , సంఘ కార్యవర్గసభ్యులు వెంకటసుబ్బయ్య , సునీల్, వినయ్ ,రాజు, డేవిడ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి క్రీడ నైపుణ్యాన్ని పెంచుకోవాలి

### -ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులు యువత తో కలిసి నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రెడ్డయ్య, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ తో కలిసి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఈఓలు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్యలతో పాటు ఉపాధ్యాయులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల పరిధిలోని యువత విద్యార్థుల్లోని క్రీడా స్ఫూర్తిని వెలికి తీసి రాష్ట్రస్థాయిలో వారికి అవకాశం కల్పించడం కోసమే ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టాడని అన్నారు.సచివాలయ పరిధిలో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులు అంద చేయడం జరుగుతుందన్నారు.మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం నిర్వహించిన కబడ్డీ , వాలీబాల్ , కోకో, షటిల్, క్రికెట్ క్రీడా పోటీలును వారు ప్రారంభించారు. ప్రభుత్వం క్రీడలకు సంబంధించి క్రీడా సామాగ్రిని కూడా ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సర్పంచ్ రమణయ్య, ఎంపిటిసిలు దస్తగిరి,శంకర్ నాయుడు, వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు అమ్మబత్తిన రమేష్ ,ఉప సర్పంచ్ రాజారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు రవి ఆచారి, తోటం శెట్టి వరుణ్ కుమార్, లక్ష్మీరెడ్డి, చాన్ బాషా, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలి

**మైదుకూరు మేజర్ న్యూస్:** అంగన్వాడిల సమస్యలుపరిష్కరించకుంటే జగన్ పతనం తప్పదు సిఐటియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.మనోహర్, నాగసుబ్బారెడ్డి సమ్మెకు మద్దతు తెలిపిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుంటే జగన్ ప్రభుత్వం పతనం తప్పదని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.మనోహర్,నగసుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు,మైదుకూరు లోఅంగన్వాడీ వర్కర్లు హెల్పర్ల్ చేస్తున్న సమ్మెలోభాగంగా నేడు కాలి క%శీ%చాలతో గరిటలతో చప్పుడుచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈసందర్భంగ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంతో నేడు జరిగే చర్చలు సపలికృతం అయ్యేలా ప్రభుత్వం వ్యవహరించాలని మొండి వైఖరితో కాకుండా వారిపట్ల సానుకూల దృక్పథంతో ప్రభుత్వం వ్యవహరించాలని వారు కోరారు, కనిసవేతనం అమలు గ్రాడ్యూటీ అమలు,మినిసెంటర్లను మెయిన్ సెంటర్లు గ ప్రమోట్ చేయటం తదితర సమస్యలను పరిస్కరించాలని వారు డిమాండ్ చేశారు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూకేంద్రప్రభుత్వం గ్రాడ్యూటీ



అమలు చేయకపోతే కనీసం ప్రశ్నించే పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం లేదని వారుదుయ్యబట్టారు, ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయకుండా డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడిల ఆక్రోశానికి బలికావద్దొనివారు హితవు పలికారు,ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు శ్రీరాములు,శివరాం, సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సునీల్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులురెబ్బనరసింహాలు యూనియన్ నాయకురాలు ,చెన్నమ్మ, శోభ,లక్ష్మి,ధనలక్ష్మి,భారతి,అనురాధ అంజనమ్మ,శ్యామల సిఐటియు నాయకులు జహంగీర్ బాషాతదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి జిల్లా పట్రా సంక్షేమ సంఘం సమావేశంను విజయవంతం చేయండి

### -రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్

వేముల న్యూస్: ఆంధ్రప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం అధ్వర్యంలో బుధవారం ఉదయం అనగా నేడు ఏర్పాటు చేస్తున్న శ్రీ సత్య సాయి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం ను ప్రతి ఒక్క పట్రా కులస్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ మంగళవారం సాయంకాలం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ బుధవారం ఉదయం శ్రీ సత్య సాయి జిల్లా కదిరి మండలం కదిరి లో అనంతపురం రోడ్ శ్రీ దత్తా ఫంక్షన్ హాల్ నందు శ్రీ సత్య సాయి జిల్లా పట్రా సంక్షేమ సంఘం సమావేశంను రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు అధ్వర్యంలో సమావేశం జరుగుతుంది అని అన్నారు. ఈ సమావేశం లో శ్రీ సత్య సాయి జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేస్తాం అని తెలిపారు.జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి జిల్లా సభ్యులను ఎన్నిక జరుగుతుంది అని అన్నారు.అలాగే జిల్లా నాయకుల సహకారం తో సమావేశం నిర్వహించి సంఘం బలోపేతం కోసం తీసుకోవలసిన చర్యలు,అలాగే



నియోజక వర్గం మండల స్థాయి కమిటీల నియామకం గురించి చర్చ జరుగుతుంది అని,అలాగే రాష్ట్ర జిల్లా కమిటీలకు దిశ నిర్దేశం ను పెద్దలు తెలియ జేస్తరు అని,రాబోయే కాలం లో సంఘం కోసం చేయవల్సిన కార్యక్రమలు అలాగే రాజకీయాల్లో సంఘం పాత్ర,రాబోయే రోజుల్లో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు అలాగే చట్ట సభల్లో ప్రాధాన్యం పైన చర్చించి తదుపరి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడం కోసం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.అలాగే అక్కడే మధ్యాహ్నం విందు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని .కావున ప్రతి ఒక్క పట్రా కులస్థులు పాల్గొని శ్రీ సత్య సాయి జిల్లా ఆత్మీయ సమావేశం ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం సంఘం రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,వివిధ జిల్లా ల అధ్యక్షులు నాయకులు కూడా పాల్గొంటారు అని అన్నారు.

## 19 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు

### - అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి

మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించి,అందులో శుక్లం ఉన్న వారిని గుర్తించి 19 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడించారు.మంగళవారం క్యాటరాక్ట్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసుకొన్న వారికి వైద్యులు తగిన సలహాలు,సూచనలు అందించి వారిని వారి ఇళ్లకు పంపడం జరిగింది.అలాగే వారికి అవసరమైన మందులను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ పేదలకు కంటి చూపు ఇబ్బంది రాకుండా వారికి కంటి వెలుగు అందించడమే లక్ష్యంగా కంటిలో శుక్లం వున్న వారిని గుర్తించి వారికి లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా క్యాటరాక్ట్ సర్జరీలు చేయడం జరుగుతోందని తెలిపారు.దీంతో వారి కుటుంబాల్లో కంటి వెలుగులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని చెప్పారు.అంధత్వ నివారణ కోసమే తమవంతు ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ మరియు పిఆర్ఓలయన్ గౌతమ్ రెడ్డి,జీఎస్టీ సభ్యులు లయన్ మహేష్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## లింగాలలో కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవం

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని లింగాల గ్రామంలో శ్రీ శ్రీ అపర్ణ సిద్దేశ్వర స్వామి శివాలయం వనం భావి దగ్గర వెలసియున్న శ్రీ కాశిరెడ్డి నాయన గుడి నందు ఆరాధన మహోత్సవం ఘనంగానిర్వహించారు.

ఈ ఆరాధన మహోత్సవంలో భాగంగా ఉదయం 5 గంటలనుంచే పూజా కార్యక్రమాలు మరియు అభిషేకాలుజరిపించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 10 గంటల వరకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చెక్కభజనకార్యక్రమాలు, కోలాట మరియు తాళాల భజనలు, ఇలాంటి కార్యక్రమాలుజరిపించారు. అలాగే రాత్రి 9 గంటలకు నెల్లూరు సాయి ఈవెంట్స్ వారిచే ఆర్కెస్ట్రా నిర్వహించారు. అనంతరం రాత్రి 12 గంటలకు జ్యోతిని వదలడం జరుగుతుందన్నారు.

లింగాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు శ్రీశ్రీశ్రీ కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవంలోపాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 99 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** ఏ దిక్కుమొక్కులేని పేద కుటుంబాలకు ఎప్పుడు ఎర్ర జండా అండగా నిలుస్తుందని సీపీఐఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్లు పేర్కొన్నారు.కడపజిల్లా పోరుమామిళ్ళపట్టణంలో గాంధీ బొమ్మసర్కిల్, తిరుపతి రెడ్డి కాలనీలో సీపీఐ 99వఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ భారత దేశంలోమహా విప్లవం స్పూర్తితో కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆవిర్భవించిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అన్నారు.భారతదేశంలో 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింద న్నారు.98 సంవత్సరాలు పూర్తిచేసు కుని 99 వ సంవత్సరంలోఅడుగు పెడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం వేడుకల్లో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.నాటి నుండి నేటి వరకుస్వాతంత్రఉద్యమంలో,కార్మికుని పని గంటల విధానంలో, వెట్టి చాకిరీ, దోపిడీ, తెలంగాణ సాయుధ పోరాటంలో, లాహెూర్ కుట్ర కేసులో, శ్రామికులకోసం యూనియన్లు ఏర్పాటు చేయడంలో,వేతనాలకోసం,సామాజిక భద్రత కోసం,పెన్షన్లకోసం, ఉద్యోగ భద్రత ,మహిళ, విద్యార్థి సంఘాలు , కమ్యూనిస్టు పోరాటపటిమ చూపించిందన్నారు కమ్యూనిస్టులు దేశద్రోహులనితప్పుడుప్రచారంచేస్తున్న బీజేపీ ప్రభుత్వం గద్దెదించేందు కు ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు కేశవ, ఫిరోజ్, శాఖ కార్యదర్శులు బెల్లం భాష, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, ఇన్ సాబ్ నాయ కులు , సఫా, చాంద్ భాషాఆటోనాయకులు,సుబ్బు, మహిళనాయకులుజ్యోతి,గురమ్మ, మహబూబ్ చాంద్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలను అభివృద్ధి చేయడానికే ఆడుదాం : ఎంపీడీవో గంగయ్య



**కలికిరిమేజర్ న్యూస్ :** క్రీడలను అభివృద్ధి చేయడమే ఆడుదాం ఆంధ్ర ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో గంగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కలికిరి మేజర్ పంచాయతీ రెడ్డివారి పల్లిలోని బాలుర హైస్కూల్, పలవలి, మేడికుర్తి, మహల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నూర్జహాన్, జడ్పిటిసి పద్మజాలోకవర్ధన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆటల పోటీల విషయంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసి విద్యార్థులను ఉత్సాహవంతులుగా చేయాలని శారీరిక దృఢత్వంతో ఆరోగ్యంగా ఉంటారనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె తెలియజేశారు. గుట్టపాలెం గ్రామపంచాయతీలో సర్పంచ్ రెడ్డివారి వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు ప్రారంభించినట్లు తెలిపారు. మహల్ గ్రామం నందు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను, ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిజ్వానా, సర్పంచ్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు. మేకుర్తి గ్రామపంచాయతీ జెడ్పీ హైస్కూల్ నందు సర్పంచ్ సిద్ధప్ప, నాగవేణి, నాగేంద్ర, ఎంపిటిసి అల్లా బక్షు, ఆధ్వర్యంలో ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ప్రారంభించారు. మంగళవారం బి. కొత్తకోట జడ్పీ హైస్కూల్ ఆవరణంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా జ్యోతిని వెలిగించి, జెండాను ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారనాథరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా వివిధ క్రీడా పోటీలను ప్రారంభించినట్లు తెలిపారు. క్రీడా మైదానంలో యువతి యువకులకు, విద్యార్థులకు, క్రీడల పట్ల ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వైయస్సార్సీపి ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్, బి. కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, ఎంఈఓ రెడ్డి శేఖర్, ఆర్ఐ శ్రీనివాసులు, ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్, జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## తెలుగుదేశం పార్టీతోనే గ్రామ స్వరాజ్యం: టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే గ్రామ స్వరాజ్యం లభిస్తుందని అంతేకాకుండా గాంధీజీ కలలుగన్న రాజ్యం వస్తుందని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు మంగళవారంపెద్దముడియం మండలం దిగువ కల్వటాల గ్రామంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పంచాయితీల్లో గ్రామ సర్పంచ్ ద్వారా అభివృద్ధి జరిగేది అన్నారు.ప్రస్తుత వైసీపీ పాలనలో సర్పంచ్ లు కేవలం పదవులకు మాత్రమే పరిమితమయ్యారు తప్ప వారి అధికారం గ్రామాభివృద్ధికి ఉపయోగపడటం లేదన్నారు.గ్రామాభివృద్ధికి కేటాయించిన పంచాయితీ నిధులను పక్కదోవ పట్టిస్తున్న ఈ ప్రభుత్వ వైఖరి పట్ల పల్లెల్లో ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఈ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.స్థానికంగా కల్వటాల గ్రామానికి రెండు సంవత్సరాల క్రితం ఓవర్ హెడ్ ట్యాంక్ మంజూరు అయ్యిందని కానీ ఈ అసమర్థ ఎమ్మెల్యే పూర్తి చేయలేక గాలికి వదిలేశాడు అన్నారు.అలాగే ఎస్ ఆర్ బి సి కాల్వ పనులు అసంపూర్తి పనుల గురించి ముఖ్యమంత్రిని అడిగే ధైర్యం ఈ ఎమ్మెల్యే కి,ఎంపీకి లేవని ఎద్దేవా చేశారు.నోరు తెరిస్తే ఈ ముఖ్యమంత్రి పులివెందుల,జమ్మలమడుగు రెండు నాకు రెండు కళ్ళు అంటాడే తప్ప జమ్మలమడుగు లో ఆయన చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తున్న నన్ను గెలిపించండి మీ గ్రామాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి. మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి,కడప పార్లమెంట్ అధ్యక్షులు లింగారెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, దేవగుడి యూత్ రాయల్ కిరణ్,.చక్రపాణి రెడ్డి, మాధవరెడ్డి, రాధారెడ్డి, ద్వారకానాథ్ రెడ్డి, మహేష్, బాబా పీర్, బాలుడు, వెంకటసుబ్బయ్య, తలారి నాయుడు, దొడియం రవీందర్ రెడ్డి, చైతన్య రెడ్డి, ప్రసాద్, ఇమామ్ హుస్సేన్, మునిస్వామి, సుబ్బయ్య, హుస్సేన్ సాహెబ్, దస్తగిరి, సుదర్శన్, సంగీతరావు, ఎకో శివ, చెన్నయ్య, హాజీవల్లి, దాడియం రవీంద్రారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



## ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల ను ప్రారంభించిన మండల కన్వీనర్, జెడ్పీటీసీ,ఎంపీపీ

**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో అలాగే వి.కొత్తపల్లి గ్రామం నందు ఆడుదాం ఆంధ్ర ఆటల పాటల ను వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణ గంగాదేవి మంగళవారం ప్రారంబించారు.ఈ ఆటల పోటీలు వేముల ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ అర్జున రావ్ అధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణ గంగాదేవి హాజరు అయ్యారు.వారు ముందు గ ఆటల పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ,గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీసి వారిని జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేలా చేయాలన్న ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రవేశపెట్టారన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని ఆలోచనలను సీఎం వైఎస్ జగన్ ఆచరణలో పెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్రీడాకారులకు సూచించారు. అనంతరం వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రికెట్ పోటీలను, టాస్ వేసి ప్రారంభించారు.కాసేపు క్రికెట్ ఆడారు,అలాగే నల్ల చెరువు పల్లి లో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ నాగ ప్ప,గంగరాజు, కో ఆప్షన్ మండి మా పీరా,మాజీ ఎంపీటీసీమల్‌రెడ్డి,హెచ్ యం నాగిరెడ్డి,శ్రీకాంత్, వేమ నారాయణరెడ్డి,సిబ్బంది సులోచన్,శశి,కల్యాణి,ఇమం బాషా,నిత్య,శశికళ,ఉమాపతి,వసంత లక్ష్మి,ఓబులేసు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు పాల్గొన్నారు.

